సిమ్లా సభలో ఆజాద్ ప్రకటన —1-వ పేజీ

ఆస్ట్రేలియా ప్రధాని మృతి —2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

భారత సారిక్రామిక విధానము —3-వ పేజీ

నాయకత్రయ సమావేశం —2-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. FRIDAY. 6th July, 1945. No. 81. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

పరాధీన ప్రజలందరి స్వాతంత్ర్యాన్ని కాంగ్రెస్ కోరుతూ ఉన్నది

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఎదుర్కొంటున్న మహత్తర బాధ్యత

అమెరీ నియోజక వర్గంలో తీవ్రపోటీ

భారత సమస్య అప్రధానమైనది

కార్మిక అభ్యర్థి చాకచక్యం

బర్మింగుహాం, జూలై 4. జూలై 5 వ తేదీని ఇంగ్లాండులో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కార్యదర్శి అమెరీ స్పార్క్-బ్రూకు నియోజకవర్గము నకు కన్సర్వేటివుపార్టీ అభ్యర్థిగానున్నారు. వారికి పోటీగా కమ్యూనిస్టు పార్టీ తరఫున ఆర్. పి. దత్తుగారు నిలువబడ్డారు. కార్మికపక్షము తరఫున పూర్మరుగారు నిలువబడ్డారు

ఎన్నికల ప్రచారము సందర్భములో భారతదేశమునకు స్వాతంత్ర్య ప్రదానవిషయములో అమెరీగారు ఏమిచేయగల్గినారు అనే విషయము విశేషంగా చర్చకువచ్చి యుండలేదు. కారణమేమనగా, భారత దేశ రాజకీయసమస్యను పరిష్కరించుటకై సిమ్లాలో వేవెల్ ప్రతిపాదనలు చర్చింపబడుచునే యున్నవి. అమెరీగారు ఇండియా కార్యదర్శిగా ఉండి ఏమేమి ఘనకార్యములు చేశారనే విషయమై చర్చించుచులో భారతదేశ ప్రశంస వచ్చింది. పై జెప్పిన ముస్టరు పోటీదారులను అభ్యర్థులున్నూ అనేక మీటింగులలో ఉపన్యసించారు. కాని, ఆ మీటింగులలో వేవెలు పథకమును గూర్చి ప్రశ్నించినవారు ఒక్కరున్నూ లేరు. కాని బెంగాలులోని క్షామమునకు అమెరీగారు బాధ్యులుకారా అనే విషయమై సభలలో చాలామంది ప్రశ్నలు అడిగారు.

భారతదేశం విషయంలో నిర్వర్తించవలసిన కర్తవ్యములనుగూర్చి అమెరీయున్నూ, పా మీ దత్తుగారున్నూ వాదిస్తూ ఉన్నారు. కాని, ఇండియా విషయమై ప్రస్తావించుటవల్ల ఇంగ్లండులోని వోటరుల మనస్సులను ఆకర్షింపజాలరు. కార్మిక పక్ష అభ్యర్థియైన పూర్మరుగారు అందుచేత ఆ విషయం విడిచిపెట్టి, భారతదేశం సుఖితంగా ఉంటేనే బ్రిటిష్ వ్యాపారం అక్కడ బాగా సాగి స్పార్క్-బ్రూకు నియోజకవర్గంలోని ఫ్యాక్టరీలు వృద్ధిలో ఉండి ప్రజలు కూడా సుఖితంగా ఉండగలరని సభలలో వాదిస్తున్నారు. ఈ విధంగా వోటర్లకు బోధపరచి వారి వోట్లను పూర్మరుగారు ఆకర్షిస్తున్నారు. భారతదేశానికి అక్రమం చేయకూడదని యు న్యాయము కలుగజేయవలెననియు బ్రిటిష్ కార్మికపక్ష సిద్ధాంతమైయున్నది. ఆ విషయమునే పూర్మరుగారు నొక్కివక్కాణిస్తున్నారు.

అమెరీగా దుపన్యసించినమీటింగులలో కొన్నిచోట్ల చాలామంది అల్లరి చేశారు. అటువంటి దుర్మార్గులను అమెరీగారు తీవ్రంగా ఖండించడం ప్రారంభించారు. అప్పటి నుంచి అమెరీగారి యెడల వోటర్లకు కొంత అభిమానం హెచ్చింది. అమెరీగారు పల్కిన మాటల అంతరార్థమును వోటర్లుచాలామంది ఇకముందుమననముచేసుకోగలరు.

అగ్రనాయకులు అధికారం స్వీకరిస్తే, కాంగ్రెస్‌సంస్థ భవిష్యత్తేమిటని చర్చ

పెద్దలు పదవులలో చేరితే, కాంగ్రెస్ నాయకత్వం ఎవరు వహిస్తారు?

పరిస్థితులలో 1937 నాటికీ నేటికీ గల తేడా

సిమ్లా, జులై 4 : "కాంగ్రెస్ వర్కింగుకమిటీ మహత్తరమైన బాధ్యతను ఎదుర్కొంటున్నది." అని ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు తనతో అన్నట్లు ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు. 1942 నాటి క్రిప్స్‌రాయబారాల సందర్భంలో తప్ప, తాత్కాలికంగానే అయినప్పటికీ-కాంగ్రెస్ తన విప్లవాత్మక విధానాన్ని కట్టిపెట్టి, కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పరిపాలనా బాధ్యతను స్వీకరించడమా, మానడమా అనే సమస్యను ఆలోచించవలసిన అగత్యం ఏర్పడలేదు. అట్టి అగత్యం తిరిగి నేడు ఏర్పడింది.

వర్కింగ్ కమిటీని ఎదుర్కొన్న సమస్యలు

కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యులు ప్రస్తుతం చర్చిస్తున్న ముఖ్య సమస్యలు ఇవి: (1) కాంగ్రెస్‌సంస్థ భవిష్యత్తేమిటి? (2) రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలలో పని చేయడానికి అతి సమర్థులైన వ్యక్తులెవరు? (3) వేవెల్ ప్రతిపాదనలనుసరించి భారతదేశ భావిరాజ్యాంగ నిర్మాణానికి దోహదం యిచ్చే సామర్థ్యం గల కొత్త ప్రభుత్వాన్ని (దేశంలోని వివిధ వర్గాల కలయికతో) ఏర్పాటుచేయడం ఎలా?

(4) ఈ ప్రభుత్వంలో పని చేయడానికి యెన్నుకొన్న సభ్యులందరూ కలసికట్టుగా పనిచేసేటట్లు చేయడం ఎలా?

(5) వంగరాష్ట్రక్షామం లాంటి విపాద సంఘటనలు సంభవించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారవిధానం అమలుజరిగేటట్లు చూడడం ఎలా?

(6) ప్రస్తుత అసాధారణ దుస్థితినుంచి దేశం బయటపడాలంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాధనసంపదనంతటినీ ఏవిధంగా సద్వినియోగం చేయడం?

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఇప్పటికి రెండు రోజులనుంచీ సమావేశమై ఈ సమస్యలను తర్కిస్తున్నది. వేవెల్ పథకాన్ని, తద్వారా ఉత్పన్నమయే వివిధసమస్యలనూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చర్చిస్తున్నట్లు రాష్ట్రపతి ఆజాద్ తెలియజేశాడు.

కాంగ్రెస్ సంస్థ భవిష్యత్తేమిటన్న దే ఈ రోజు చర్చకువచ్చిన ప్రధాన సమస్య. ఈ సమస్యనుగురించి నాయకులు ఇదివర

(2 వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ లీగ్‌ల ప్రాతినిధ్యం

నాయకుల సభలో ఖాన్ సాహెబ్ జిన్నా షర్షణ వివరాలు

ఏసంస్థ సభ్యులకు ఆసంస్థ ప్రతినిధని మధ్యవర్తి జవాబు

సిమ్లా, జులై 4 : నాయకుల సభలో డాక్టర్ ఖాన్ సాహెబ్‌కూ, జిన్నాకూ జరిగిన వాగ్వాద వివరాలు ఇప్పుడు మరికొన్ని తెలియవస్తున్నవి. కాంగ్రెసు అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహించగల జాతీయసంస్థ అని మౌలానా ఆజాద్ నాయకులసభలో ప్రకటించి నప్పుడు ముస్లింలీగ్ అధ్యక్షులు జిన్నాగారు లేచి కాంగ్రెస్ సవర్ణ హిందువుల సంస్థ అని అన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించజాలదనికూడా ఈయన అన్నారు.

డాక్టర్ ఖాన్‌సాహెబ్ వెంటనే లేచి "నేను సవర్ణ హిందువునా" అని వేవెల్‌ద్వారా జిన్నాను ప్రశ్నించినారు. "నేను మహమ్మదీయుడ్ని. స్వచ్ఛమైన కాంగ్రెస్‌వాదిని" అనికూడా ప్రకటించారు. వేవెల్ సౌక్యం కలిగించుకొని కాంగ్రెస్ తన సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. అలాగైతే ముస్లింలీగూ అంతే.

కాంగ్రెస్‌లో ముస్లిం లున్నారు. ముస్లింలీగ్‌లోచేరని ముస్లిములు చాలామంది ఉన్నారు. కనుక ఈ రెంటిలోనూ లేని ముస్లింలసంగతి ఏమిటి అనేప్రశ్న బయలు దేరింది.

కార్యవర్గంలో ముస్లింసభ్యత్వాన్ని నిర్ణయించేప్పుడు లీగ్ తరఫున ఎందర్ని ఉంచాలి అని రాజప్రతినిధి దీర్ఘంగా ఆలోచించవలసివుంటుంది. ముస్లింసభ్యులు అందరూ లీగ్‌కు చెందినవారే ఉంటారనడానికి వీలులేదు. కొత్తగా ఎన్నికలు జరిగి, ముస్లింలీగ్ తన బలాన్ని ప్రదర్శించుకునేవరకూ యిప్పటి స్థితిని అంగీకరించకతప్పదు.

అదనా అందుకు లీను అంగీకరించకపోతే రాజప్రతినిధి లీనుకు ఇవ్వదలచుకున్న స్థానాలను అలా వదిలివేసి మిగిలిన పార్టీల ప్రతినిధులతో కార్యవర్గాన్ని యేర్పాటుచేస్తారని తెలుస్తున్నది. లీను తన ప్రతినిధిని మార్చుకొని కార్యవర్గంలో చేరదలచినప్పుడు రాజప్రతినిధి ఏలాంటి ఆభ్యంతరమూ చెప్పరు.

అసలు లీనుకూడా రాజప్రతినిధి కోరికను అనుసరించి పేర్లపట్టికను తయారుచేసి ఒకరోజు అటు యిటుగా రాజప్రతినిధికి అందచేస్తారని తెలుస్తున్నది.

సిమ్లాసభలో ఆజాద్ విస్పష్టప్రకటన వివరాలు

"పాశ్చాత్య రాజ్యాల సామ్రాజ్య వ్యాపకవిధానాన్ని సహింపము"

భారతసైన్యం, విదేశాంగవిధానముల వివరణ

వీటోవిషయమై వేవెల్‌హామీకి రాష్ట్రపతిసంతృప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సిమ్లా, జూలై 4: కాంగ్రెసు కార్యవర్గ సమావేశము నేడుదయము 9 గంటలనుంచి 11-30 గంటలవరకున్నూ, మధ్యాహ్నం రెండుగంటలనుంచి సాయంత్రం ఆరుగంటలవరకున్నూ జరిగినది. మధ్యాహ్నం సమావేశము మాత్రము గాంధీజీ మకాములో జరిగినది. తిరిగి రేపుకూడా ఇదేవిధంగా సమావేశము జరుగుతుంది. రేపటి సమావేశములో అన్ని విషయములమీదా నిర్ణయములు జరుగగలవు.

లోగడ నేను సూచించినట్లు ఆజాద్ కార్యవర్గానికి సిమ్లాసభ చర్చలను సభసమావేశానికి పూర్వము తెచ్చుకు లార్డ్‌వేవెల్‌కూ జరిగిన చర్చలనూ వివరముగా నివేదించినారు. తాను ఏవిధంగా కాంగ్రెసు ధోరణిని స్పష్టము చేసిందీకూడా తెలిపినారు.

"కాంగ్రెసు అఖిలభారత జాతీయ సంస్థ. ఏ కులమతవర్గములకూ చెందినది కాదు. ఈ విషయములో ఎలాంటిమార్పుకూ, సమాధానమునకూ కాంగ్రెసు వొప్పుకోదు." అని ఆజాద్ నాయకుల సభలో అసందిగ్ధముగా మొదటిరోజునే ప్రకటించి ఉన్నారు.

భారతీయ సైన్యము, ఇరుగుపొరుగు దేశాలు, వీటి విషయంలో కాంగ్రెస్ వైఖరి ఏమిటి? అనే ప్రశ్నకుకూడా రాష్ట్రపతి స్పష్టంగా సమాధానము చెప్పినారు.

"కాంగ్రెస్ జాతీయ సైన్యమును కోరుతూఉన్నది. అంగబలంలోనేకాక, దృక్పథంలోకూడా జాతీయత ప్రస్ఫుటం కావాలని కాంగ్రెస్ వాంఛించుచున్నది. భారత విదేశాంగ విధానము, యుద్ధములో భారతదేశము పాల్గొనడము ఇత్యాది విషయములలోనూ కాంగ్రెస్ వైఖరి సుస్పష్టమే.

"జపాన్ పూర్తిగా లొంగిపోయేవరకూ కాంగ్రెస్ అన్నిశక్తులనూ సమీకరించి యుద్ధాన్ని సాగిస్తుంది. కాని మధ్యప్రాచ్య, దూరప్రాచ్యములందు కాంగ్రెస్ పాశ్చాత్య రాజ్యాల సామ్రాజ్య విస్తరణకు, దోహదమివ్వజాలదు. అట్టి సామ్రాజ్యవిధానానికి కాంగ్రెస్ ఆసరా ఎన్నటికీ ఉండదు.

"ప్రపంచ ప్రజలందరి స్వాతంత్ర్యమునూ కాంగ్రెస్ కాంక్షించుచున్నది. అందుచేత బర్మా, మలయా, డచ్ ఈస్టిండీస్ ఇరాక్, సిరియా, అరేబియా, ఇరాన్ దేశీయులకు స్వాతంత్ర్యం యిచ్చివేయాలని కాంగ్రెస్ విధిగా కోరుతుంది."

కాంగ్రెస్ కార్యవర్గం ఏనిర్ణయంచేసినా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదిస్తేనే అది ఖాయమౌతుందనీ, అందుచేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీపై గల నిషేధాన్ని తొలగించి, యిప్పటికీ యింకా జైళ్లలో ఉన్న కమిటీ సభ్యులను విడుదల చేయవలసిందనీ ఆజాద్ సూచించినారు.

సభ గావించిన కొన్ని తాత్కాలిక నిర్ణయాలను తాను కాంగ్రెస్ తరఫున అంగీకరించినానని కార్యవర్గమునకు తెలియచేసినారు. జపాన్ పూర్తిగా ఓడిపోయేవరకూ తూర్పు యుద్ధాన్ని కాంగ్రెస్ అంగీకరిస్తున్నది. కొత్త రాజ్యాంగ విధానము ఏర్పడేవరకూ బ్రిటిషు ఇండియా (స్వదేశీ సంస్థానాలు మినహా) పరిపాలనా బాధ్యతను నిర్వహించడానికి కాంగ్రెస్ అంగీకరిస్తున్నది. అంగీకారం సాధ్యమని సభ్యులందరూ తలంచినప్పుడు నూతన రాజ్యాంగవిధానంగురించి సమాలోచనలు జరపడానికి, రాజ్యాంగ చట్టనిర్మాణయంత్రాలన్ని యేర్పాటుచేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. సభలో ఆజాద్ కాంగ్రెస్ తరఫున అంగీకరించిన విషయాలు ఇవే.

కార్యవర్గంలో సమర్థులు అగ్రగణ్యులూ ఉండాలనే సూచనను కూడా ఆజాద్ అంగీకరించినారు. ఆ కార్యవర్గంలో హిందువులూ (నిమ్నజాతులకు చెందనివారు) ముస్లింలు సమానస్థానములు కలిగిఉండాలి. ఈ కార్యవర్గం ప్రస్తుత రాజ్యాంగ చట్టానికి లోబడి పనిచేయాలి వీటికికూడా కాంగ్రెస్ అధ్యక్షులు వొప్పుకున్నారు.

గవర్నరుజనరలు వీటో విషయంలో తనతో వేవెల్ చెప్పినమాటలను బట్టి కాంగ్రెస్‌కు ఆ అధికారం (అంత ఆభ్యంతరం గా ఉండదని ఆజాద్ కార్యవర్గం వారికి నివేదించినారు. తను చాలావరకు తృప్తి చెందినానని కూడా తెలిపినారు.

ప్రస్తుతము గవర్నరుల పాలన క్రింద నున్న రాష్ట్రములలో మంత్రివర్గముల పునః స్థాపన గురించి నేటి సమావేశములో చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది. కార్యవర్గానికి సూచింపవలసిన పేర్ల విషయమై రెండురోజులుగా జరుగుచూఉన్న చర్చలు నేటి సాయంకాలం సమావేశంలో ఒకదారికి వచ్చినట్లు తెలుస్తున్నది.

"ఇంతవరకూ ఎలాంటి ఆటంకములూ లేవు"

సిమ్లాచర్చలు : ఆజాద్‌ప్రకటన

నెహ్రూ - వేవెల్ సంభాషణలు చాలా సంతృప్తికరంగా సాగినవి

సిమ్లా, జూలై 5:—నిన్న సాయంత్రం కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సమాప్తమైన తర్వాత, యునైటెడ్ ప్రెస్ విలేఖరి జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకొని చర్చలధోరణి ఎట్లాఉందని అడిగాడు. 'అంతా బాగానే జరుగుతోంది' అన్నాడు నెహ్రూ.

దేశాన్ని ప్రస్తుత దుస్థితినుంచి బయట పడవేయడానికి కేంద్ర కార్యవర్గంలో ప్రముఖ కాంగ్రెస్ వ్యక్తులు ఉండడం అత్యవసరం కనుక ఆ విషయమై బాగా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

నిన్నటి సమావేశానంతరం అధ్యక్షుడు ఆజాద్ పత్రికలవారితో మాట్లాడుతూ, 'సాధారణ విషయాలను' గురించే చర్చ జరిగినట్లు తెలిపారు.

కార్యవర్గ సమావేశం నుంచి ఇవతలకు రావడంతోడనే పత్రికా విలేఖరులు ఆజాద్‌ను చుట్టవేసి, సమావేశంలో ఏమి జరిగిందో చెప్పమన్నారు. అజాద్ మైకు ఎంతైందని అడిగి 6-25 అయినట్లు తెలుసుకొని 'మేము 4 గంటల 25 నిమిషాల సేపు సమావేశమై, వేవెల్ ప్రతిపాదనలనూ, కార్యవర్గానికి ఎన్నుకొనే వ్యక్తులను గురించీ, దేశానికి సంబంధించిన అనేక గొప్ప విషయాలను గురించీ చర్చించాము' అని హాస్యోక్తిగా అన్నాడు.

ఆజాద్ ప్రకటన

సిమ్లా, జూలై 5: సిమ్లా సంభాషణల ఫలితం విషయమై రాష్ట్రపతి మౌలానా ఆజాద్ ఆశాభావాన్నే కలిగివున్నట్లు కనిపిస్తున్నది. కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం ఈ ఉదయం పూర్తి అయిన తర్వాత, అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరికి ఇలా తెలియజేశాడు: "ఈ అపరాహ్ణం జరిగే సమావేశంలో కాంగ్రెసు తరఫున సూచించేపేర్ల జాబితాను వర్కింగుకమిటీ ఆమోదిస్తుంది." వర్కింగుకమిటీలో సభ్యులుగాని కాంగ్రెసు ప్రతినిధులను కూడా ఈనాటి సమావేశానికి హాజరుకావలసిందని ఆహ్వానించినట్లుకూడా ఆజాద్ తెలియజేశాడు:

పరిస్థితి ఎలావున్నదని ప్రశ్నించగా ఆజాద్ ఇలా అన్నాడు. "చాలా బాగావున్నది. రహదారి కనిపిస్తునేవున్నది. ఇప్పటివరకూఅవాంతరాలేమీ కలగలేదు."

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ శుక్రవారంనాడు వైస్రాయితో పండిట్ నెహ్రూ ఇంటర్‌వ్యూ చాలా సంతృప్తికరంగానే నడిచిందనీ, వర్కింగ్‌కమిటీ చర్చకు ఆ ఇంటర్‌వ్యూ ప్రాతిపదికగా ఉపయోగపడిందనీ ఆజాద్ అన్నాడు.

ముస్లింలీగ్ చేరకపోతే కాంగ్రెస్ వైఖరి ఎలావుంటుందని ప్రశ్నించగా ఆజాద్ ఇలా అన్నాడు: "అప్పుడేమి చేయాలో నిర్ణయించవలసిందిలార్డ్ వేవెల్. నేను ఒక్క కాంగ్రెస్ తరఫున మాత్రమే మాట్లాడగలను. కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు, మా భూమికను మేము నిర్వహిస్తామని ఇదివరకే స్పష్టపరచాము."

భారత ముస్లిందరికీ లీగ్ ప్రాతినిధ్యం వహింపజాలదు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ నాయకత్వములో సంపూర్ణ విశ్వాసప్రకటన

కాంగ్రెస్‌నాయకులకూ వేవెల్‌కూ తంతివార్తలు

సిమ్లా జూలై 4 : కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు మౌలానా అబుల్‌కలామ్ అజద్‌గారి నాయకత్వమునందు సంపూర్ణ విశ్వాసము వెల్లడించుప్రకటన నొకదానిని జమైతుల్-ఉలేమాఇ-హింద్, జాతీయ ముస్లిమ్ సభాధ్యక్షుడు మౌలానా హుస్సేన్ అహమ్మద్ మదానీగారు గావించియున్నారు.

బ్రిటిష్ కామన్‌వెల్తునుండి విడిపోవు హక్కుతోకూడిన సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు దేశమునందలి అభ్యుదయశక్తు లన్నిటిలోను కలసి పనిచేయు సంసిద్ధతను మౌలానా అహమ్మద్ మదానీగారు పునరుద్ఘాటించుచున్నారు.

ప్రకటన వివరాలు

ఢిల్లీలో జూన్ 28 తేదీన నా అధ్యక్షతను జాతీయ ముస్లిమ్‌సంస్థలసభ జరిగియుండెను. ఆసభలో ఆమోదింపబడిన తీర్మానమును మౌలానా అజదుగారికిని, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారికిని వివరించి చెప్పుటకుగాను కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ఆహ్వానముపై నేను సిమ్లా వచ్చితిని. ఇప్పుడు సిమ్లాలో చర్చింపబడుచున్న పథకము విషయమై జాతీయ మహమ్మదీయ సంస్థలన్నిటి వైఖరిని స్పష్టీకరించుట ఆ సభ ఉద్దేశ్యమైయుండెను. భారతస్వాతంత్ర్యమునకు సాధనభూతముగా వున్నంతవరకు మాత్రమే జాతీయమహమ్మదీయులు గానిని ఆమోదింప సిద్ధముగా వున్నారు. కనుక గత 25 సంవత్సరములలో వారు గావించిన పోరాటములను, త్యాగములను దృష్టియందుంచుకొని వారు పథకము విషయమై నిర్ణయములు గావించెదరు. సిమ్లాసభ పర్యవసానము, చాలవరకు వేవెల్ ప్రభువు ఉద్దేశ్యములపైనను, కార్యపద్ధతిపైనను ఆధారపడియుండుననుట స్పష్టము. ఐనప్పటికి, మౌలానా అబుల్‌కలామ్ అజద్‌గారి నాయకత్వముయెడల మాకు సంపూర్ణ విశ్వాసము కలదని భారతదేశమునందలి మహమ్మదీయ జాతీయవాదు లందరిపక్షమునను పునరుద్ఘాటింప గోరుచున్నాను.

బ్రిటిష్ కామన్‌వెల్తునుండి విడిపోవు హక్కుతోగూడిన స్వాతంత్ర్యము మనందరి ఆశయమై యున్నది. ఈ ఆశయసిద్ధికి దేశమునందలి అభ్యుదయశక్తు లన్నిటితోను కలిసి పనిచేయ జాతీయమహమ్మదీయులు సంసిద్ధులై వున్నారు. (2 వ పేజీలో)

కాంగ్రెసు ఖాదీ-గ్రామపరిశ్రమల ఎగ్జిబిషన్
గాంధీనగర్-బెజవాడ.
15-7-45 నుండి 30-7-45 వరకు
(కృష్ణాపుష్కర సందర్భమున)
ప్రారంభకులు: ఖాన్ అబ్దుల్‌గఫూర్ ఖాన్ (సరిహద్దుగాంధీ).
అధ్యక్షులు : డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు.
డోర్నాయికుల స్టాల్సు — ఒక్కొక్క స్టాలు 10' × 9' అడ్డరు 25/- లు. ముందుగా అడ్వాన్సు పంపినవారికే స్టాల్సు రిజర్వుచేయబడును. వెంటనే దుఖాస్తులు పంపండి.
అయ్యదేవర కాళేశ్వరరావు, అధ్యక్షులు.

గమనించి పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి 1945 సం॥ జూలై 6 శుక్రవారం
బ॥ ద్వా రా 12-25 కృ సా 4-5 వర్జ్యం లేదు.
బ॥ ప్రయాణదినం జూలై 7 శనివారం తె॥ ప్ర॥ 10-23 రో స 2 43 వర్జ్యం ఉ 7-9 మొ 8-40 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి
శుక్రవారము

వేవెలు ధర్మము

1942 సం॥ ఆగస్టు మాస ప్రారంభమున జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశము ఎంత ప్రాముఖ్యమైనదో, ఇపుడు సిమ్లాలో జరుగుచున్న సమావేశముకూడ అంత ప్రాముఖ్యమైనది. వైస్రాయి కార్యవర్గమను తాత్కాలిక కేంద్రప్రభుత్వమునకు, సభ్యుల పట్టికను సమర్పించుటకు, ప్రభుత్వములో చేరిన ముందు కాంగ్రెసు ఎదుర్కొన వలసిన అనేకసమస్యలను గురించి పర్యాలోచించి సమగ్రమైన నిర్ణయములు చేయుటకు ఈ సభ సమావేశమైనది. వేవెలు పథకము నామోదించి తాత్కాలిక ప్రభుత్వములో పాల్గొనిన, కాంగ్రెసు చరిత్రయందు నూతనాధ్యాయము ప్రారంభమైనదని చెప్పవలెను.

అంతకు పూర్వ మెట్లున్నప్పటికి, గాంధి శకారంభమునుండి, కాంగ్రెసు జాతీయ విప్లవసంస్థగా మారిపోయినదో సహాయ నిరాకరణము ప్రధాన సాధనమార్గమైనది. సర్వాధికారము వశపరచని రాజ్యాంగములో అధికార బాధ్యత వహించిన లక్ష్యసిద్ధికి ఆటంక మేర్పడు లేగాక, కార్య నిశ్చయమే భగ్నమవునని భావించుతూవచ్చిరి. 1937 సం॥లో రాష్ట్రములలో మంత్రిపదవులు స్వీకరించినది, జాతీయ సాంఘను త్రోసిపుచ్చి చేసిన తలకు చుట్టబడిన 1935 చట్టమును భగ్నమొనర్చుటకే కాని మరొక ఉద్దేశముతో కాదు. జాతీయ ఆత్మగౌరవమునకు భంగముకలుగునని తోచగనే 1939 సం॥లో ఏడు రాష్ట్రములలోను మంత్రిపదవులకు రాజీనామా నిచ్చినది. కాబట్టి కాంగ్రెసుకు, ముస్లిమ్‌లీగునకు సామ్యములేదు. కాంగ్రెసు కనుక మొత్తము సభ్యుల పేర్లను సూచించిన వేరు విషయము. అలా కాక కొద్ది మందిని మాత్రము సూచించిన వాని నామోదించుటకు పట్టుపట్టక తప్పదు.

జాన్‌కర్టిన్ మృతి

క్యాన్బెరా, జూలై 5: ఆస్ట్రేలియా ప్రధాని జాన్‌కర్టిన్ నిద్రలో రాత్రి 4 గంటలపుడు ప్రశాంతంగా చనిపోయాడని తాత్కాలిక ప్రధాని యస్. యం. పోర్డు ప్రకటించాడు.

హృద్రోగము ఆతని మరణమునకు కారణమయ్యెను. శ్వాసకోశములలో జ్లేష్మప్రకోపం ఎక్కువైనందున గత మేఘాసం అతడు ప్రధానిత్వం వదులుకోవలసి వచ్చింది. అప్పటినుంచి అతడు తిరిగి ఉద్యోగం స్వీకరించగలడనే ఆశ రోజురోజు సన్నగిల్లి పోయెను. కర్టిన్ సమర్థతతో యుద్ధ నిర్వహణ భారమును వహించాడు. సామ్రాజ్య రాజకీయాలలో కూడా ఆరితేరినవాడై యుండినాడు. ఆస్ట్రేలియాకు జపానునేనల దండయాత్ర భీతి ఎక్కువగా నుండిన సమయమున తన జీవితము అతడు కట్టుబట్టలుచేసి ప్రజలు శత్రువులను ప్రతిఘటించుటకు సర్వసన్నద్ధులగ నుండునట్లు చేశాడు.

మాత్రముచే న్యాయహారము అన్నియు సవ్యముగ నడచునని తలచుట భ్రమ. కీడెంచే మేలెంచవలెను. కాబట్టి అన్ని రకములైన పరిస్థితులను ఎదుర్కొనుటకు కాంగ్రెసు కట్టుదిట్టము చేయవలసియున్నది. కేంద్ర ప్రభుత్వములో పాల్గొనినప్పటికి జాతీయసమస్య పరిష్కారమై సంపూర్ణస్వాతంత్ర్యము లభ్యమగువరకు, కాంగ్రెసు యొక్క విప్లవతత్వము ఈషణ్మాత్రము మొక్కపోకుండ నిలిచి యుండుటకు, ప్రయత్నింపవలెను. ఎపుడో వేవెలు పథకము దారితీయునన్న కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీయొక్క జయాపజయములు కూడ తాత్కాలికప్రభుత్వ జయాపజయములమీద నుదానిలో కాంగ్రెసుకు గల పలుకుబడిమీదను ఆధారపడియున్నవి.

ముస్లిమ్‌లీగునకు మహమ్మదీయ జనాభాలో ఎంత పలుకుబడియున్నప్పటికీ, తాత్కాలిక ప్రభుత్వమునకు కాంగ్రెసు చేరినపుడే, జాతీయప్రతిష్ఠరాగలదు. కాబట్టి ఆ ప్రతిష్ఠ ననుసరించి కాంగ్రెసు సూచించిన పేర్లను రాజప్రతినిధి ఆమోదించవలసి యున్నది. కేంద్ర ప్రభుత్వములో పాల్గొనినప్పటికి జాతీయసమస్య పరిష్కారమై సంపూర్ణస్వాతంత్ర్యము లభ్యమగువరకు, కాంగ్రెసు యొక్క విప్లవతత్వము ఈషణ్మాత్రము మొక్కపోకుండ నిలిచి యుండుటకు, ప్రయత్నింపవలెను. ఎపుడో వేవెలు పథకము దారితీయునన్న కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీయొక్క జయాపజయములు కూడ తాత్కాలికప్రభుత్వ జయాపజయములమీద నుదానిలో కాంగ్రెసుకు గల పలుకుబడిమీదను ఆధారపడియున్నవి.

ముస్లిమ్‌లీగునకు మహమ్మదీయ జనాభాలో ఎంత పలుకుబడియున్నప్పటికీ, తాత్కాలిక ప్రభుత్వమునకు కాంగ్రెసు చేరినపుడే, జాతీయప్రతిష్ఠరాగలదు. కాబట్టి ఆ ప్రతిష్ఠ ననుసరించి కాంగ్రెసు సూచించిన పేర్లను రాజప్రతినిధి ఆమోదించవలసి యున్నది. తాము పాటించిన దృష్టితో కాక, కేవలము జాతీయ దృష్టితోనే సభ్యుల పేర్లను సూచించెదమని కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించెను. తాత్కాలిక కాంగ్రెసు ఎదుర్కొన వలసిన అనేకసమస్యలను గురించి పర్యాలోచించి సమగ్రమైన నిర్ణయములు చేయుటకు ఈ సభ సమావేశమైనది. వేవెలు పథకము నామోదించి తాత్కాలిక ప్రభుత్వములో పాల్గొనిన, కాంగ్రెసు చరిత్రయందు నూతనాధ్యాయము ప్రారంభమైనదని చెప్పవలెను.

అంతకు పూర్వ మెట్లున్నప్పటికి, గాంధి శకారంభమునుండి, కాంగ్రెసు జాతీయ విప్లవసంస్థగా మారిపోయినదో సహాయ నిరాకరణము ప్రధాన సాధనమార్గమైనది. సర్వాధికారము వశపరచని రాజ్యాంగములో అధికార బాధ్యత వహించిన లక్ష్యసిద్ధికి ఆటంక మేర్పడు లేగాక, కార్య నిశ్చయమే భగ్నమవునని భావించుతూవచ్చిరి. 1937 సం॥లో రాష్ట్రములలో మంత్రిపదవులు స్వీకరించినది, జాతీయ సాంఘను త్రోసిపుచ్చి చేసిన తలకు చుట్టబడిన 1935 చట్టమును భగ్నమొనర్చుటకే కాని మరొక ఉద్దేశముతో కాదు. జాతీయ ఆత్మగౌరవమునకు భంగముకలుగునని తోచగనే 1939 సం॥లో ఏడు రాష్ట్రములలోను మంత్రిపదవులకు రాజీనామా నిచ్చినది. కాబట్టి కాంగ్రెసుకు, ముస్లిమ్‌లీగునకు సామ్యములేదు. కాంగ్రెసు కనుక మొత్తము సభ్యుల పేర్లను సూచించిన వేరు విషయము. అలా కాక కొద్ది మందిని మాత్రము సూచించిన వాని నామోదించుటకు పట్టుపట్టక తప్పదు.

కాంగ్రెస్ భవిష్యత్తు

(1-వ పేజీ తరువాయి)

కన్నకూ ఇంత నీరసంగా వర్ణించలేదు. 1937 లో కాంగ్రెస్‌వారు పదవిస్వీకారం చేసినప్పుడు, అగ్రనాయకులు మంత్రివర్గాలలో చేరకు వెలుపలచుండి పార్లమెంటరి బోర్డుద్వారా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల విధానాన్ని ఫలప్రదంగా కంట్రోల్ చేశారు. అందుచే అప్పుడు కాంగ్రెసు సంస్థ యథాప్రకారం దేశంలో నాయకత్వం వహించగలిగింది. కేంద్రప్రభుత్వ కార్యభారము స్వీకరించడం అవసరమని నిర్ణయం జరిగింది కాబట్టి అగ్రనాయకులు ప్రభుత్వంలో చేరకుండా వుండడానికి వీలున్నదా అనే సమస్యను ఇప్పుడు ఎదుర్కొనవలసి వచ్చింది. నాయక ప్రముఖులు అధికారాన్ని స్వీకరించక పోయిన పక్షంలో, కేంద్రప్రభుత్వ బాధ్యతను పైన వేసుకున్నప్పటికి పూర్తిఫలితం చేకూరదేమోననే సందేహంకూడా లేకపోలేదు.

మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్, సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ, బాబు రాజేంద్రప్రసాద్ ఇత్యాది ప్రముఖులు కేంద్రప్రభుత్వబాధ్యతను స్వీకరించే పక్షంలో, కాంగ్రెస్ సంస్థ ఏమైపోతుంది? వీరందరూ పదవులలో వుండిపోతే, కాంగ్రెస్‌సంస్థను ఒక పద్ధతిలో నడిపి, కంట్రోల్ చేయగల సమర్థులెవరున్నారు? పైగా, వివిధ రాష్ట్రీయప్రభుత్వాలూ అనుసరించవలసిన విధానాన్ని యెవరు కంట్రోల్ చేయడం? కేంద్రప్రభుత్వానికి సలహాలు ఇచ్చి నడపడం ఎవరు? ఇల్లాంటి సమస్యలన్నీ ఇప్పుడు తలయెత్తినవి. ఈ నాయకప్రముఖులు పదవులు స్వీకరించక పోతే, వారిబదులు నియోగించడానికి తగిన సమర్థులెవరున్నారు?

కేంద్రప్రభుత్వసభ్యులందరూ ఒక జట్టుగా, కలసికట్టుగా పనిచేసేటట్లు చూడడానికి ఏ ఏర్పాటుచేస్తే బాగుంటుంది? కేంద్రప్రభుత్వానికీ, రాష్ట్రప్రభుత్వాలకూ మధ్య సహకారవిధానాన్ని, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సహకారవిధానాన్ని నెలకొల్పడానికి పద్ధతి ఏమిటి?

వర్కింగ్ కమిటీసభ్యులు ఈమధ్యాహ్నమంతా ఈ అంశాలనుగురించే తర్జనభర్జన చేశారు.

ఇంకా ఏవిధమైన నిర్ణయానికీ రాలేదు. ఇవి చాలా ప్రధానమైన అంశాలు కాబట్టి, వర్కింగ్ కమిటీ సభ్యులు మరొకరోజు కూడా వీటినే చర్చించవచ్చు. ఈ అంశాలన్నిటినీ సంతృప్తికరంగా పరిష్కరించకోవడంపైనే, వైస్రాయి కార్యవర్గానికి కాంగ్రెస్ పేర్లు సూచించడం ఆధారపడివున్నది. ఈ అంశాలు తేలిపోతే, వైస్రాయి కార్యవర్గానికి పేర్లు సూచించడం ఇట్టే నిర్ణయమవుతుంది. ఈ సందర్భంలోనే వర్కింగ్ కమిటీ సభ్యులు మహాత్ముని సలహాను అర్థించారు.

కొత్త కార్యవర్గంలో ఎవరిపేర్లు వుండాలనే విషయాన్ని గురించి వర్కింగ్ కమిటీ సభ్యులు ఈరోజు చర్చించారు. కాని, అపరాన్హంమాత్రం మైన సూచించిన ప్రధానాంశాలను గురించి మాత్రమే చర్చిస్తారుగాని కార్యవర్గ సభ్యుల పేర్లను గురించి చర్చించరని తెలుస్తున్నది.

వర్కింగ్ కమిటీ సభ్యులు రేపటి ఉదయం మౌలానా ఆజాద్ వద్ద (అరబ్ హౌస్‌లో) చర్చ ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

అతిరహస్యం

వైస్రాయి కార్యవర్గానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సూచించే పేర్లను బహు జాగ్రత్తగా, అతిరహస్యంగా వుంచడం అవసరమని నిర్ణయించారు. ఇందుకు తగిన బందోబస్తులన్నీ చేశారు. పేర్ల జాబితాను తయారుచేసి వైస్రాయికి పంపినతర్వాత, జాబితాను పంపడమైనదనే వార్తను మాత్రమే ప్రకటిస్తారుగాని వివరాలను ప్రకటించరు. కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య కృపలానీగారు ఈ విషయాన్ని తెలియజేశారు.

వైస్రాయి ప్రకటించేవరకూ పేర్ల జాబితాను బయటపెట్టకూడదనే నిర్ణయం జరిగింది.

కాంగ్రెస్ హైకమాండ్ పేర్ల జాబితాను వైస్రాయికి శుక్రవారం నాటికి పంపాలని ఆశిస్తున్నది.

ఎందరిపేర్లు పంపాలి?

కొత్త కార్యవర్గంలో పనిచేయడానికి ఎంతమందిపేర్లు అవసరమో అంతమంది పేర్లనే పంపి, ఆ పేర్లన్నిటినీ వైస్రాయి ఆమోదించాలని కోరడమా, లేక చాలామంది పేర్లనుపంపి వైస్రాయి తన ఇష్టం వచ్చినవారిని ఎన్నుకునేటట్లు చేయడమా అనే అంశంపై వర్కింగ్ కమిటీ చుట్టూలు చర్చించింది.

కొద్దిమందిపేర్లను మాత్రమే చర్చించి ఆ పేర్లన్నిటిని వైస్రాయి ఆమోదించాలన్నంటయల్ల, ప్రతిష్టంభన ఏర్పడవచ్చునని కొంతమంది సభ్యులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఆ పద్ధతిని అనుసరిస్తే, కేవలం ముస్లింలీగ్ పద్ధతినే అవలంబించినదవుతుందనికూడా వీరు తెలియజేస్తున్నారు. వేవెల్ ప్రతిపాదనలను అంగీకరించామని కాంగ్రెసువారు అన్నారు కాబట్టి, కాంగ్రెసు ప్రతినిధులు ఈ పద్ధతిని అవలంబించడానికి వీల్లేదని వీరిచారన.

నాయకత్రయ సమావేశం

బిర్లాన్‌బర్లిన్‌వెళ్లనున్నాడట

లండన్, జులై 4: అమెరికా కొత్త కార్యదర్శి జేమ్స్ యఫ్. బిర్నెస్ తొందరలోనే అస్వస్థమగు ట్రూమన్‌తో కలిసి బర్లిన్‌కు వెళ్లనున్నట్లు వెలువడినదర్లు నాయకత్రయసమావేశం త్వరలోనే జరుగునని ఎంచుటకు అవకాశం కలిగిన దని రాయిటరు ప్రత్యేక విలేఖరి చెబుతున్నాడు.

ఫ్రాన్స్ స్పెయిను సరిహద్దు పట్నమైన హెండయేలుంచి చర్చిలు అక్కడికి త్వరలో వస్తాడని వదంతిగా నున్నట్లు వార్త అంటనది. చర్చిలు తన పతితోను, కుమారులతోను విమానంలో లండను నుంచి బోర్డోకు మంగళవారంనాడు రాగలడని ఆ వార్త సూచించింది. స్పానిష్ రేడియోలో కూడా ధృవపడని యీ వార్తయే వినిపించెను. లండన్ అధికారవర్గాలు యీ వార్తలవిషయమై ఎట్టి అభిప్రాయము తెలుపలేదు.

హరీహాప్కిన్సు జబ్బుగా నున్నందున అతడు నాయకత్రయసభకు హాజరుకాని శ్వేతభవనంప్రకటన వెలువడింది. జోసఫ్ డేవిస్‌కూడా యీ కారణంచేతనే బహుశా హాజరుకాడని వృథపడనివార్తలు సూచిస్తున్నాయి.

తాను బర్లిన్‌వల్ల తిరిగి వచ్చేవరకు తనకాళ్ళ ఉద్యోగులంతా కార్యభారాన్ని జాగరూకతతో నిర్వహిస్తూ ఉండాలని అమెరికా కొత్తకార్యదర్శి జేమ్సుబిర్నెస్ ఆ ఉద్యోగులకు చూచి చెప్పినట్లు న్యూయార్కు రేడియో యీదినం ప్రకటించింది. బిర్నెస్ ఎడ్వర్డు స్టెటినియస్‌ను, కార్డెల్ హుల్‌నుకూడా సందర్శించి మాట్లాడగలడు. (రాయిటరు)

త్రినాయకసమావేశం: ట్రూమన్ ప్రయాణం

లండనులో ముందు దిగుతాడా?

లండన్, జులై 4. బెర్లిన్ నాయకత్రయ సమావేశానికి వెళ్లటానికి పూర్వం ప్రెసిడెంటు ట్రూమన్ ముందు చర్చిలుతో మాట్లాడటానికి లండనులో దిగుతాడా అంటున్నారు. బెర్లిన్‌పథ అయ్యాక లండను వస్తాడని సెనకటివార్తలు వెలువడున్నవి. ఈ సంగతి అరకోవటం ఎందుకు వచ్చిందంటే- సూయజ్, పనామా మున్నగు కీలకస్థానాలపై తనకుగూడా అధికారం ఉందనుకుని రష్యాకోరుతోంది. అందువల్ల బ్రిటను అమెరికా కూడబలుక్కొని రష్యాకోర్కెల ప్రతిఘటించటానికి ముందు చర్చిలు అవసరమట.

సమావేశం వాయిదా వెయ్యవచ్చు

వాషింగ్టన్ వచ్చినపుడు అదివరకు ఒక్కసారే చర్చిలను ట్రూమన్ కూడా ఉన్నాడు. అదిగూడా క్షణమాత్రమే. లాస్కీని అనుకోవలసిందని కొందరు మించుమించు ఆట్లీకి చర్చిల్ త్రీయుమే అందడేనని అంటువల్ల తీవ్రమైన పరిణామాలు కలుగవచ్చునని అంటున్నారు. నాయకత్రయ సమావేశం వాయిదా పడవచ్చుననిగూడా ఇప్పుడు అనుకుంటున్నారు. బ్రిటిషు రాజకీయాలు అస్థిరంగా ఉంటంవల్ల జులై 10 న అనుకున్న బెర్లిన్ సమావేశం మరి కొంతకాలం వాయిదా పడవచ్చునని పారిస్ అంకారావార్తలు వెలువడున్నాయి. టాంజీర్ విషయంలో రష్యా జోక్యం గూడా మరోకారణంగా వెలువడున్నారు. పైగా ఆట్లీ బెర్లిన్ ప్రయాణంగూడా సందేహాస్పదంగానే ఉంది. లేబర్ పార్టీ కార్యవర్గసభ్యుడు గ్లన్విల్. హెచ్. గ్రీన్ ఈవిషయమై ఇల్లా వెలువడున్నాడు- నేనే గనుక ఆట్లీనయితే చర్చిల్‌తో బెర్లిన్ వెళ్లటాన్ని నిరాకరించేవాణ్ణి. సమయం తీరిపోయినపుడు చర్చిల్ సహచరులపై విరుచుకుపడ్డాడు. అతనితో పొత్తేమి?

రాజకీయప్రతిష్టంభనను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పుకుంటూ మరొక ప్రతిష్టంభనను సృష్టించడం భావ్యం కాదని వీరంటున్నారు.

వేవెల్ ప్రతిపాదనలు భారతదేశస్వాతంత్ర్యసాధనకు ఉపయుక్తంగా వున్నవని కాంగ్రెస్‌వారు విశ్వసిస్తున్నారు. కాబట్టి, కొత్తచిక్కులు లేచిపోట్టకుండ మంచిదని కాదంటున్నారు.

లార్డు వేవెల్ చిత్తశుద్ధియెడల మహాత్మా గాంధికి, మౌలానా ఆజాద్‌కు నమ్మకం కుదిరినందున, కొత్త కార్యవర్గంలో పని చేయడానికి ఎక్కువమంది పేర్ల జాబితాను పంపించి, వారిలో ఇష్టమయిన వారిని ఎన్నుకునే బాధ్యతను వైస్రాయికి వదలివేయడమే మంచిదని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

విఫలమవుతుందా?

లండన్, జులై 4: సిమ్లా రాజకీయ "భారతమితి"లో పాదరసంగీటు తర్జనభర్జనలో వున్నదనీ, బ్యాస్తాయులో పరిశీలకులు కొందరు అంతగా నిస్పృహపొందకపోయినప్పటికీ, సిమ్లా సమావేశం విఫలం కావచ్చునని అభిప్రాయపడుతున్నారని లండన్ "టైమ్స్" పత్రికకు సిమ్లా విలేఖరి వార్త పంపారు.

లోకోద్ధరణసంఘం రాయబారవర్గం

ఇండియానుండి రూ. 8 కోట్ల సరుకుకావాలి

ఢిల్లీ, జులై 4: అయిరోపా సంగ్రామంవల్ల ఫ్రెంచ్‌నైన దేశాల ప్రజలకు కావలసిన అనేక వస్తుసామగ్రులను సప్లయిచేయుటకు నిమిత్తము మిత్రరాజ్యాలవారు రేప్పటి నేపున లోకోద్ధరణ సంఘము, రష్యపువ ఒక రాయబారవర్గము త్వరలోనే ఇండియాకు రానున్నది. కొన్ని ముఖ్యావసరములైన సరకులను భారతదేశమునుంచి కొనుక్కొనుటకు సాధ్యాసాధ్యతలను పరిశీలించుటకై యీ రాయబారవర్గము ఇంకా రాకపచ్చుచున్నది.

ఈ లోకోద్ధరణసంఘ నిధికి సమర్పించునిమిత్తమై ఇండియాప్రభుత్వమువారు ఈ సంవత్సరం బడ్జెటులో 8 కోట్లుప్రత్యేకించారు. లోకోద్ధరణసంఘమువారికి రూ 8 కోట్ల కిమ్మతుగల సరకును ఇండియానుంచి సప్లయిచేయవచ్చును. కాని అంతకు మించిన కిమ్మతుగల సరకునుకూడా వారు కొనుక్కొనేయెడల, అట్టి అదనపు సరకులకు లోకోద్ధరణసంఘంవారు తమనిధిలో నుంచి రొక్కమును ఇండియాప్రభుత్వానికి చెల్లింపవలెను.

భారతదేశప్రజలకు ఇచటిసరకులు చాలడంలేదు

అఖిలభారత వాణిజ్యమండలి కమిటీవారు ఇండియా గవర్నమెంటుకు యీ క్రిందిరీతిగా ఒక లేఖ వ్రాసిరి.

ముఖ్యంగా ఆహార పదార్థములున్నూ బట్టలున్నూ భారతదేశంనుంచి శత్రువిముక్త రాజ్యాలకు సప్లయిచేసే నిమిత్తం ఇండియానుంచి తీసికొని పోవుటకు వీలు లేదు. భారతదేశంలోని ప్రజలకే ఇక్కడ ఉన్న ఆహారవస్తువులున్నూ వస్త్రములు న్నూ సరిపోవుటలేదు.

లోకోద్ధరణ సంఘమునకు ఇండియా ప్రభుత్వం రూ 15 కోట్లు యిచ్చుటకు వాగ్దానం చేసియుండెను. కాని, యీ సంవత్సరం ఇండియా ప్రభుత్వపు బడ్జెటులో రూ 8 కోట్లు మాత్రమే లోకోద్ధరణ సంఘమునకు సమర్పించే నిమిత్తం ప్రత్యేకింపబడియున్నది. ఈ వ్యత్యాసము ఏవిధంగా ఏర్పడినదో ఇండియా ప్రభుత్వమువారు తెలియజేయవలసియున్నది.

నేడు వేవెల్‌కు కార్యవర్గ సభ్యుల పట్టిక అందచేస్తారా?

కార్యవర్గం మూడవరోజు సమావేశ వివరాలు

సిమ్లా, జూన్ 5: నేడుదయం కాంగ్రెసు కార్యవర్గసమావేశం ఆజాద్ బసలో ఉదయం 9 గంటలనుంచి 11-30 గంటలవరకు జరిగింది. కార్యవర్గ సభ్యులుగాక డాక్టర్ ఖాన్ సాహెబ్ కూడా చర్చల్లో పాల్గొంటున్నారు.

మధ్యాహ్నం మళ్లా మనోర్‌విల్లాలో గాంధిజీ సమక్షాన కార్యవర్గసమావేశం ప్రారంభమైంది. గత రెండురోజులలో వలెనే నేడున్నూ ఆరుంబావుదాకా జరగవచ్చు. ఈ సమావేశంలోని కార్యవర్గసభ్యుల పట్టిక విషయమై అంత్యనిర్ణయం జరుగవచ్చు. సిమ్లాసభకు ఆహ్వానితైన కాంగ్రెసువారందరూ ఒకద్దిలో చర్చలో పాల్గొన్నారు. సమావేశము రేపున్నూ జరుగవచ్చును.

కాని కార్యవర్గ సభ్యులు మరో 2 రోజులున్నా ఉండవచ్చును: కాంగ్రెస్ సూచించిన కార్యవర్గ సభ్యుల పట్టికను అధ్యక్షులు రేపు సాయంత్రం వేవెల్‌కు అందచేయవచ్చును. ఆజాద్ సెంటు నెహ్రూకూడా వెళ్లి వేవెల్ అభిప్రాయములు తెలుసుకొని యత్నించవచ్చు. కాంగ్రెస్ బహుశః 14 మంది పేర్లనూ సూచింపక 8 మందినే సూచించి అందులో నే అందరికీ ప్రాతిధ్యం ఉండేలా చూడవచ్చునని యీ ఉదయం ఇక్కడ ప్రబలిన వదంతులవల్ల తెలియుచున్నది.

కాంగ్రెస్ కార్యవర్గం రెండు ముఖ్య విషయాలను రేపు చర్చించవచ్చు. లీగ్ సహాయ నిరాకరణంచేసి వేవెల్ మెప్పించి ఊరుకుంటే కాంగ్రెసుముందు కర్తవ్యం ఏమిటి?

కాంగ్రెస్ సూచించిన పేర్లలో వివిధ రాష్ట్రప్రాతినిధ్యానికి భంగం వచ్చేలాగా రాజప్రతినిధి కాంగ్రెస్ పట్టికనుంచి ఎన్నుకుంటే ఏమిచేయాలి?

ఈ రెంటివిూద ఇంకెవరూ కొంచెం చర్చ జరిగింది. నేటి సమావేశంలోనూ ఈ విషయమై చర్చిస్తారు. కాని అంత్య నిర్ణయం రేపుగాని జరుగదని అభిజ్ఞులు అభిప్రాయపడుతూ ఉన్నారు.

మద్రాస్ ప్రధాని పట్టాభిగారా?

యం. భక్తవత్సలం లేఖ

తమిళాంధ్ర కేరళ కాంగ్రెస్ ఎసెంబ్లీల ఏకాభిప్రాయం

సడివాడ, జులై 5. డాక్టరు పట్టాభి సీతారామయ్యగారిని మద్రాస్ ప్రధాన మంత్రిగా ఊహిస్తున్నారు. 15 న సమావేశమయే లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీవారు పట్టాభిగారు నిరాకరిస్తే తప్ప వారినే పార్టీ లీడరుగా ఎన్నుకుంటారు. పార్టీ నాయకత్వానికి ఒప్పుకోవలసినదని అడుగుతూ కాంగ్రెస్‌పార్టీ సమావేశకర్త యం. భక్తవత్సలంగారు డాక్టరు పట్టాభిగారికి ఉత్తరం వ్రాశారు. తమిళాంధ్ర కేరళ రాష్ట్రీయ కాంగ్రెస్ ఎసెంబ్లీలవారు ఏకగ్రీవంగా ఇందుకు ఒప్పుకుంటున్నారు. పట్టాభిగారికి స్వభావతః పదవులంటే గిట్టకపోయినా కాంగ్రెసు కార్యసంఘం వారు వారిని ఒప్పించవచ్చును.

అయితే తిరిగి రాజగోపాలాచార్యుల వారినే నాయకుడుగా ప్రతిష్ఠించవలెనని కృషిచేస్తున్నవారు లేకపోలేదు. లోగడ 1942 లో రాజీనామా నిచ్చిన సభ్యులను గూడ ఆహ్వానించవలసినదని డాక్టరు సుబ్బరాయన్‌గారు సూచించగా పార్టీ నియమావళినిబట్టి సభ్యులుకానివారినివిడిచే వీలులేదని సమావేశకర్త తెలియజేసినారు. ఇంతలో మద్రాస్ మేయర్ యం. రాధాకృష్ణ పిళ్లగారు రాజగోపాలాచారిగారినే నాయకుడుగా ఎన్నుకోవలెనే తీర్మానం పంపినారు. జులై 15 న పార్టీ సమావేశములో కొన్ని విచిత్రమైన సంగతులు తటస్థపడవచ్చును.

లీగ్ ప్రాతినిధ్యం

(1-వ పేజీ తరువాయి),

కలకత్తా, జులై 4: కలకత్తా యం దేవ్రపడియున్న కేంద్రజాతీయ మహమ్మదీయ సంఘాధ్యక్షులు సర్ ఏ. ఎచ్. ఇజ్జనీ ఎమ్. ఎల్. ఏ. గారు రాజప్రతినిధికి ఒక తంతివార్తనంపుచు అ. భా. ముస్లిమ్‌లీగు మహమ్మదీయులందరి ప్రతినిధి సంస్థకాదని చెప్పుచున్నారు. ముందు కేంద్రమున దేవ్రపడవలచున్న కార్యవర్గములో ముస్లిమ్‌లీగులో చేరియుండని మహమ్మదీయులకు తగిన ప్రాతినిధ్యము వుండవలెనని కోరుచున్నారు.

ముస్లిమ్‌లీగులో చేరియున్న మహమ్మదీయులకును, చేరకుండ జాలుపలనున్న మహమ్మదీయులకును గల ప్రధాన విభేదములను గూర్చి నిజ్జనీగారు ప్రస్తావించి యిట్లు చెప్పుచున్నారు. "ముస్లిమ్‌లీగులో చేరియుండని మహమ్మదీయులకు రాజప్రతినిధి కార్యవర్గములో ప్రాతినిధ్యము వుండవలెను. ఇట్టి ప్రాతినిధ్యములేని యెడలయందు భారతదేశము ఏకముగాను, అఖండముగాను వుండవలెనను ఆశయముతో పని చేయుచున్న అసంఖ్యాకులగు మహమ్మదీయులకు తీరని అన్యాయము జరిగినదగును. అ. భా. ముస్లిమ్‌లీగు భారతదేశమునందలి యావన్మంది మహమ్మదీయుల ప్రతినిధిసంస్థ కాజాలదు. కాదుగూడను."

జిన్నా నాయకత్వ నిరాకరణము

సిమ్లా, జూలై 4: వీహారు మాజీప్రధాని యూనస్‌గారు కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి ఈక్రింది తంతివార్త పంపియున్నారు: జిన్నాగారు అన్నాలీగ్ ప్రతినిధికాదు. ఈ విషయమును రాజప్రతినిధికి తంతి మూలమున తెలిపితిమి. మోమిన్ సభకు స్వతంత్రముగా ప్రాతినిధ్యమువుండవలెను."

ముస్లిమ్-ఇ-కుర్షిద్ (ఢిల్లీ) కార్యదర్శి మౌలానా అజాద్‌గారికి ఈ క్రింది తంతి వార్త పంపియున్నాడు: మహమ్మదీయుల ప్రతినిధిగావుండు హక్కు స్వార్థత్యాగికి మాత్రమే కలదు. ఇట్టి స్వార్థత్యాగి మౌలానా అజాద్‌గాని జిన్నా కాదు. (అ. ప్రె.)

బెంగాల్ ముస్లిం నాయకుని ప్రకటన

కలకత్తా, జులై 4: ముస్లింలీగు భారత ముస్లింలలో నూటికి 90 మందికి ప్రాతినిధ్యం వహిస్తుందనజాలదు. ఏలు లేదని సమ్యుల్ జబ్బరుద్దీన్ అనే ఆయన ఒక ప్రకటన చేశాడు. ఈయన బెంగాల్‌లోని ప్రోగ్రెసివ్ కొయలిషన్‌పార్టీ కార్యదర్శి.

లీగు ఈ నాడు పలుకుబడిగల సంస్థా, ముస్లింలలో చాలా మందికి ప్రాతినిధ్యం వహించగలసంస్థా కాదన్నారు. అంటే నేను

బ్రిటిష్ పార్లమెంటు ఎన్నికలు

కన్సర్వేటివు పార్టీకి కొద్ది మెజారిటీ రావచ్చు

లండన్, జులై 4. తుది ఫలితాలలో పోలింగు ఫలితాన్ని మార్చివేయగల ఏదైనా అసాధారణమైన రాజకీయ సంఘటన సంభవించనేమో యని బ్రిటిష్ పార్టీలు వేచియున్నట్లు రాయిటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు. రాబోవు నాయకత్రయ సభలో ఆట్లీ హాజరుకావడం విషయమై ఆతడు ప్రతిపత్తిగార్చి, చర్చిలుకు ఆట్లీకి జరుగనున్న వివాదము కార్మికపక్షపు విదేశాంగ విధానంగూర్చి లాస్కీతో సాగుచున్న వివాదం యింకా అంతంకాలేదు.

కన్సర్వేటివు, లిబరల్ కార్మికపక్షాల అభ్యర్థులు రేపటి ఎన్నికలకు తయారగుచున్నారు.

ఎన్నిక అనంతరం ఫలితాలు ప్రకటించుటకు మూడువారాలు వ్యవధియుండును. ఇతర యుద్ధరంగాలలో నుండే బ్రిటిషు ఓటర్లు ఓట్లు అందుటకు యింత వ్యవధి యిస్తబడింది. అట్టి కొన్ని ఓట్లు యిదివరచే అందియున్నవిగాని అన్నియును పూర్తిగా అందుటకు యింత గడువుకావలసి ఉన్నది. జులై 26 వ తేదీ తరువాత ఫలితాలు ప్రకటితమగును.

ఎన్నికలలో ఏ పార్టీకి మెజారిటీ లభ్యమగునో నిర్ధారణగా చెప్పటానికి ఎవరూ సాహసించటంలేదు. అయితే కన్సర్వేటివులకు కొద్దిగా మెజారిటీ రావచ్చునని కొందరు అనుకొనుచున్నారు.

అభ్యర్థుల భార్యలు రేపు ఓట్లు వేయించే కార్యంలో నిమగ్నులై యుంటారు. చర్చిల్ ప్రధాని చాలా ప్రాంతాలకు సంచారంచేసివచ్చినప్పటికీ అలసిపోకుండా దృఢంగానున్నాడు. ఆయన రేపు పోలింగు స్టేషనులకు వెళ్లి ఓటింగును గమనిస్తూ ఉంటాడు.

టాంజీర్ సమస్య

రష్యాకోర్కె

మిత్రరాజ్యాల వైఖరి

లండన్, జూలై 4: టాంజీర్ సమస్య చర్చకుగాను సమావేశమయ్యే పారిస్ సభలో తమకుగూడా ప్రాతినిధ్యం ఇవ్వవలసిందన్న రష్యాకోర్కె మన్నింపబడవచ్చునని విదేశ వ్యవహార వర్గాలనుంచి తెలియవస్తోంది. ఆ రష్యాకోర్కె నింకా ఆలోచిస్తున్నారని బ్రిటిషు విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకడు చెప్పాడు.

టర్కీ - రష్యా

నాయకత్రయ సమావేశంలో డార్డన

వైద్యరత్న వి. యస్. రావుగారి
(గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసి, బరంపురం)

'స్వేతకుష్ఠు మాయమైనది'

శ్రీమరమారి వటికలు మజ్జిపాలు శర్కర అనుపానముతో మూడుమాసములు సేవించితిని. శ్రీమరమారి మాత్రలు గోమూత్రములో కలిపి కొన్నాళ్లు-సుంటగలిజిరసంతో కలిపి కొన్నినాళ్లు శరీరంపైని రుద్దితిని. చర్మకుష్ఠు నిస్సందేహముగ నశించినది. నా వంట్లో గల స్వేతకుష్ఠు తెల్ల మచ్చి లన్ని మాయమై పోయినవి. శ్రీమరమారి గొప్పదివ్యౌషధమని ధృఢపడినది...

(సం) యస్. సదానందం,
(18) బెంగుళూరు సిటీ.

మీ పిల్లల జీర్ణశక్తి

క్షీణించినట్లున్నప్పుడు

జాగ్రత్తగా గమనించండి. ఆకలి లేదా సరియైన స్థితిలో లేకపోవచ్చును.—బహుశా పెద్దదయినదేమో—

ఈ ఆరంభదశ లక్షణము'

లను గమనించవలెను. అల్పపు

పిల్లవు ఉన్నదు తగులుట, మల బద్ధకము నేత వికారము, ఎక్కిళ్లు, పొట్టలో గుబులుగుబుల, ఆకలిలేకపోవుట, కడుపు పెద్దదగుట, ఉదరగ నుండు విరక్తిలక్షణ

తక్షణమే శ్రద్ధతీసుకొని ఔషధమివ్వుము.

మైలైకణములు కనిపించిన తక్షణమెఱుపువారి లివర్‌క్యూర్ వాడిన, ఆకలిపెరగ, శ్రమ, అనవసరపు ఉబ్బులేకుండా వ్యాధిని దూరించుటకు కారణమగుతుంది

లివర్ క్యూర్

పసిపిల్లలకైన & స్త్రీలను ద్వారులను పనుచున్నది. మంచిఔషధములో దొరకును

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు—మద్రాసు.

బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లక్నో — ఢిల్లీ — విజయవాడ — బెంగుళూరు — విజయనగరం.



పరిశుభ్రమైన కుచ్చులతో చేయబడి ప్రశస్తమైన అంకర్ గ్రిప్‌తో బంధించబడినది. ఆర్యన్ టూత్ బ్రష్ దీర్ఘకాలము మన్నగలదు.

ఆర్యన్ టూత్ బ్రష్

పోర్ట్ బెల్లింగ్ ఏజంట్సు
కలాపి స్టోర్సు,
స్వదేశీమార్కెటు, బొంబాయి 2. ATB. 2.

తిండి యిక్కట్టు

తిరుపతి, జులై 3: నిలవవున్న బియ్యం 3 నెలలకు చెడిపోవని గోకు వర్తకులను, చిల్లరవర్తకులను విచారించగా తెలుస్తున్నది. మామూలు బియ్యం నాసిరకపువి. ఉప్పుడు బియ్యంధర నెలరోజులనుంచి మరీ ప్రియముగా ఉంటున్నది. ఉప్పుడు బియ్యం తినే పేదవారికి కష్టం కలుగుతున్నది. ఈ హెచ్చు ధరలవలన గోకు వ్యాపారస్థులకు మంచిలాభము కలుగుతున్నది కాని బియ్యపు నాణ్యం ఏమీ మెరుగుగా లేదు.

గోధుమలున్న నాసిగానే ఉంటున్నవి అయినే యిప్పుడిప్పుడే వస్తున్న కొత్త సరుకు మంచి దంటున్నారు. పాత గోధుమలకన్న కొంచెం చౌక.

తీవ్రచర్చ, వాటాదార్ల నిష్క్రమణ

మదనపల్లి, జులై 1: కోఆపరేటివ్ స్టోర్స్ మహాజనసభ నిన్న శ్రీ సంజీవరెడ్డి (ప్రెసిడెంట్) గారి అధ్యక్షతను జరిగింది. ఆడిట్ రిపోర్టుపుట్టి పరిశీలిస్తే, సాలు సరిని జరిగిన వ్యాపారం (2 లక్షల 84 వేలు) పైన 4900 నష్టం వచ్చినట్లు తేలింది. ఈ నష్టానికి అంతకూ వెనకటి ప్రెసిడెంట్ (మరణించారు) కార్యదర్శిగార్లదే అని శ్రీ సి. స్వామిరెడ్డి (డైరెక్టర్లలో ఒకరు) గారు అన్నారు. తీవ్రమైన చర్చదీనిపై జరిగింది. వాదోపవాదాల తరువాత వాటాదార్లు నిష్క్రమించారు.

ఆ తరువాత కే. వరదాచారిగారి అధ్యక్షతను మళ్లీ సమావేశమై అధ్యక్షుని నిరంకుశ విధానాన్ని ఖండించారు. ఈ 21 న సమావేశం కావున్న సర్వసభ్య సమావేశానికి కో. ఆ. డిప్యూటీ రిజిస్ట్రారును ఆహ్వానిస్తూ తీర్మానించారు.

కీ॥ శే॥ చెన్నాప్రగడ భానుమూర్తిగారు

రాజమండ్రి, జులై 3: చెన్నాప్రగడ భానుమూర్తి పంతులుగారు నిన్న ఉదయం గోదావరిలో స్నానంచేస్తూ మునిగిపోయారు. వీరు బందరు నోబుల్ కళాశాలలో గణితోపాధ్యాయులుగాను, మద్రాసు గవర్నమెంటు తెలుగు ట్రాన్స్‌లేటరుగాను పనిచేసినవారు. పండితులు, కవీశ్వరులు. ఇటీవల కొవ్వూరులో ఆశ్రమం ఏర్పాటు చేసుకొని ఏకాంతంగా జీవనం గడుపుతూన్నారు. చని పోవునరికి 77 సంవత్సరాలు. శవం ఇంకా దొరకలేదు.

నుస్సీస్
చారుపొడి, సాంబారుపొడి
అన్నంలోని పొడినే
మీరుఎల్లప్పుడుచాడుతు
నుస్సీస్‌మాన్యుఫాక్చరింగ్‌కంపెనీ
గాంధీనగరం, బెజవాడ.

అభివృద్ధి జీవనసౌఖ్యం కావలెనంటే

విశ్వవిజయతాయెత్తు

వాడిన

సర్వత్ర విజయే భవేత్.

జీవనోపాధిని కల్పించు, ఉద్యోగవృద్ధి, అధికారుల ప్రాపకము, శత్రుజయము, వ్యాపారవృద్ధి, ఋణవిముక్తి, జనవశీకరణము, వ్యాజ్యవిజయం, వివాహప్రాప్తి, దాంపత్యసౌఖ్యము, సర్వకార్యసిద్ధి, పరీక్షలలో విజయం, సమాజంలో గౌరవం, స్త్రీలలో ఔన్నత్యం హెచ్చును, అకాలమృత్యువును తప్పించు, జిజ్ఞాస నిగ్రహించు, ఆయురారోగ్య జీవనం ప్రసాదిస్తుంది.

వెల రు. 12/8; రు 25/-; ప్రత్యేకపుది రు. 33/-; రు. 75/- పోస్టేజి పగైరాలపు రు 0-12-0 లు అవసరం. ఆర్డరుతో సొమ్ము పంపించవలెను.

PROF: M. A. MAJEED KHAN,
Evils & Witch Craft Champion,
Nidadavole, W. Godavari Dt.

ఈ వారపు గనోక్షత
అనుగ్రహములు మరియు ఫలితములను
ఆచార్యులవారి
ఈ వారపు జ్యోతిష్య మండలి



షెలెట్ క్విక్‌రిట్

నిమ్ము కాగితానికి రాకగానే ప్రాయు స్వదేశినిరాలలో ఇది శ్రేష్ఠమైనది. ఈ చేరు గ్యారంటీ సూచించును. పాంటన్ వెనుకు క్విక్‌రిట్ వాడుడు.

తయారుచేయువారు
షెలెట్ బ్రదర్సు,
8, లక్ష్మదాస్ వీధి, మదరాసు.
ఏజంట్లు కావలెను.

ప్రభుత్వ పారిశ్రామిక విధానం

డా॥ లంకాసుందరంగారి విమర్శ

మచిలీపట్నం, జులయి 5: "రాజకీయ స్వాతంత్ర్యం ఆలస్యమయినా ఫరవాలేదుగాని, ఆర్థిక స్వాతంత్ర్యం ఆలస్యం కారాదు" అని డా॥ లంకాసుందరంగారు నిన్న సాయంకాలం ఆంధ్రవాణిజ్యసంఘ సమావేశం, యుద్ధానంతర పరిశ్రమల విధానం గూర్చి ఉపన్యసించుచు చెలపిరి. సభకు సంఘాధ్యక్షులగు సి. శేషాచలం కెట్టి గారు అధ్యక్షతవహించి, డా॥ సుందరంగారు అంతర్జాతీయ వ్యవహారాలు తెలిసిన నిపుణులే అయినా, ఆంధ్రులగుటచే, మన రాష్ట్రానికే పరిశ్రమ లుపయోగపడునో, ఏవి అభివృద్ధికి పనుండునో సంహా చేయరని నమ్ముచున్నానని.

డా॥ లంకాసుందరంగారు, రామయీ రాష్ట్రం విడచి పండ్రెండేండ్లయినందునను, ఆంధ్రరాష్ట్రం గూర్చిన పరిశ్రమలు పంటల సవఖ్యా వివరములు బాగా తెలియనందున అధ్యక్షుని కోర్కెప్రకారం చెప్పజాలనందుకు మన్నింపగోరిరి. పరిశ్రమలకు సంబంధించిన పత్రిక నడిపించుచున్నందున; ఇంకిగూ మొత్తంపై తిరుగుచు, అన్ని పరిశ్రమల విషయమున, మన వాలకు లనుసరించు విధానం దేశాభివృద్ధికి ఎట్లు తోడ్పడుటలేదో చెప్పదలచితినని. భారతదేశంలో ప్రభుత్వంవారు అనుసరించుచున్న పారిశ్రామికాభివృద్ధి విధానం, పాలకుల కనుకూలంగానే నిర్ణయిస్తున్నారు గాని, దేశాని కనుకూలంగా లేదు. యుద్ధసమయంలో కూడా, వస్తువు లవసరమయినపుడు కూడా వాటి తయారుకి తగిన ప్రోత్సాహం యివ్వక ప్రభుత్వంవారు విదేశీధరకులను దిగుమతి చేయుచున్నారనియు తెలిపిరి. ఉద్ధాహరణగ, విశాఖపట్నంలో సింధియా కంపెనీవారికి కావలసిన 14 టన్నుల స్టీల్సు ఉక్కు దిగుమతిచేయుట కనుమతించనందున, ఆ కంపెనీ పనిలేక పడుకుండవలియు, బల్బులు కొన్ని మిలియన్లు దిగుమతియినందున బెంగాలులో నొక బల్బులు తయారుచేసే కంపెనీ మూసివేయవలసి వచ్చెనని యు చెప్పిరి.

వేలెలు సంప్రదింపులు ఫలించి, సేపలుపట్నానింగ సంఘ కార్యదర్శియ సెక్రటేరియటు సైభరి మారపం కష్టం గనుక యీ పారిశ్రామిక విధానంలో అస్తే మార్పు త్వరలో వస్తుందని ఆశింపలేము. అయినా ప్రజలూరుకొనరాదు. తగినకృషి, ఆందోళన చేస్తూనే వుండాలి. దేశానికి పరిశ్రమలే సిరిసంపద లేగలవు. రాజకీయ స్వాతంత్ర్యం ఆలస్యమయినా ఫరవాలేదుగాని, ఆర్థికస్వాతంత్ర్యం త్వరగారావాలి." అని డా॥ లంకాసుందరంగారు చెప్పి, డాలరు సెక్యూరిటీ స్టెర్లింగు బాలెన్సులు అన్నీ పాలకుల చేతిలో నుంచుకొని, పెట్టుబడిదారులకు పారిశ్రామికులకు తగు సహాయం బ్రిటిషు ప్రభుత్వంవారు చేయలేదని విపులంగా విమర్శించిరి.

200 సం॥ ల నుండి ఏర్పడిన బ్రిటిషు ప్రాబల్యం పోతేనేగాని భారతీయ పరిశ్రమల అభివృద్ధి కొనసాగినేరదు. ఇపుడు బ్రిటిషువారికి ఇంకిగూ మార్కెటులో అమెరికా పోటీవస్తున్నదని తెలిపిరి.

సభకు పేర్కొన్నరువచ్చి అత్యద్ధగ విరిరి.

'ఖద్దరు కడితే వడకాలి'

మదనపల్లి, జులై 5: ఖాదివస్త్రాలయమునందు కొత్త ఖద్దరు విధానము ప్రారంభించుచు నిన్నను ముక్తురంగ మవల్యాగు "ఖద్దరు కావలసిన వారంతా యిక ముందు నూలువడికి తీరాలనిరి. ఇతర వస్త్రాలు దొరక్క అందరు ఖద్దరు కొంటున్నందున వస్త్రాలు చాలక నూలువడకుట యెక్కువ చేయుటకు యీ నియమం అనుసరింపబడినదని చెప్పిరి. కామరాజ నాయకు, బెజవాడ గారుగూడ యీ నియమాన్ని పరంగూర్చి ప్రసంగించిరి.

వేంకటేశ్వరస్వామి వజ్రకిరీట ధారణ

జులై 13 మధ్యాహ్నం తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పాలకుల రూపాయలు ఖరీదుచేసే వజ్ర కిరీటముతో అలంకరించడమునని తిరుమల తిరుపతి దేవస్థానం కమిషనరు ఏ. జయరాం నాయుడుగారు తెలుపుకున్నారు.

ఆంధ్ర మోటార్ యూనియన్స్ కాంగ్రెస్

ఆంధ్రరాష్ట్ర మోటారుయూనియన్స్ కాంగ్రెస్ సభ గుంటూరులో ఈ 7, 8 లలో జరుగుతుంది. జనాబ్ షేఖ్ అబ్దుల్ సత్తార్ సాహెబుగారు అధ్యక్షత వహిస్తారు. మాగంటి బాబునీదుగారు సభలను ప్రారంభిస్తారు.

సరుకుల గిరాకీ

తిరుత్తణి, జూన్ 29: ఈ తాలూకా గ్రామాలలోనే కాక తిరుత్తణిలో కూడా ఆహార పదార్థములు మొదలైనవి దుర్లభమగున్నవి. మామూలు ధోవతులు దొరకటంలేదు. నాసిరకపు గుడ్డలుఅమ్మబడున్నవి.

వార్తావళి

పెదనుగ్లేవిలోని కృష్ణా స్మారక గ్రంథాలయ వార్షికోత్సవం అయ్యంకి వెంకటరమణయ్యగారి అధ్యక్షతను జరిగింది. మల్లెల శ్రీరామమూర్తిగారు సభను ప్రారంభించారు.

బెజవాడ సర్వనారాయణపురంలో జూన్ 28 న నిర్మాణకార్యక్రమ కేంద్రం పెట్టారు.

శ్రీ కే. ఎస్. గుప్తగారు తమ కుమార్తె వివాహ కౌలంలో మేధావి సంజీవరాయని దేశపర్యటన నిధికి వెయ్యిన్నూటపదహార్లు విరాళం ఇచ్చారని అనంతవరం నుంచి ఒకరు వ్రాస్తున్నారు.

మార్కాపురం తాలూకా వంధ్యగిరిలో తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవం జరిగినది. తిరుణాల సందర్భంలో సప్తాహం జరిగింది.

ఉప్పుగుండూరులో శ్రీ మోటూరి ఉదయంగారి అధ్యక్షతను జూన్ 24 న మహిళాసభ జరిగింది.

రాజమండ్రిలో, జూన్ 30 న పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు, చావలి వెంకటరామయ్యతాతరావుగారి గౌరవార్థం విందుచేశారు. పలువురు పెద్దలు విచ్చేశారు.

కాశీవిశ్వవిద్యాలయములోని ఆంధ్ర విద్యార్థి సహాయ సంఘానికి మునగాల రాజాగారు 18 వేలు ఎండోమెంటుగా విరాళం యిచ్చినట్లు విరాళాలు వసూలు చేస్తున్న సుందర్లరాజు (కాశీ విశ్వవిద్యాలయం లెక్చరర్) గారు మానిడదవోలు విలేఖరికి తెలిపారు.

పెద్దాపురం లో ని 2 వ క్లాసు బెంచి కోర్టును జూను 8 నుంచి 1 వ క్లాసు బెంచికోర్టుగా మార్చారు.

పేరూరు హైస్కూలులో 4 వ ఫారం పెట్టిన సందర్భంలో జూన్ 27 న ప్రారంభోత్సవం జరిగింది.

మదనపల్లిలో గుడ్డలకరువు పెరిగిపోతూవుంది.

గుంటూరు రాడికల్ డెమొక్రాటిక్ పార్టీవారు ఈ 28 న సమావేశమై, వేలెల్ ప్రణాళికను ఖండించారు.

మార్కాపురంలో జూను 26 న పాలుట్ల విశ్వనాథరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో ఏ. కె. మునిగారు ప్రపంచధోరణి-మానవ కర్తవ్యం అనే విషయమై మాట్లాడారు.

కప్పలదొడ్డి చేనేత పారిశ్రామిక సంఘ సర్వసభ్య సమావేశం జూన్ 25 న కారుపర్తి కోట్లింగంగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్రి చేనేత కమిటీ తీర్మానాన్ని అంగీకరించారు.

తెనాలి విద్యార్థి కాంగ్రెసు వర్కర్ల సమావేశం బి. సత్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతను జూన్ 29 న జరిగింది. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు విడుదల అయినందుకు సంతోషాన్ని తెలిబుచ్చుతూ, మిగతా రాజకీయ ఖైదీలను విడుదల చేయని ప్రభుత్వసంకుచిత విధానాన్ని ఖండించారు.

కర్నూలుజిల్లా మెకిలర్ అసోసిఏషన్ అధ్యక్షుడ జూన్ 27 న ఆర్. వెంకటరావుగారు పెనిసిలిన్ ఉపయోగమును గూర్చి మాట్లాడారు.

బాపట్లలో ఆగస్టు 1 నుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్సు ఆపించుటకు ప్రజలు మహాజర్లుపెట్టి ప్రయత్నిస్తున్నారు.

నిర్మాణశిక్ష

కడపజిల్లా (వయామైదుకూరు) ఆనందాశ్రమం పరిపాలనకర్త. వీ. వీరబ్రహ్మంగారు ఇలా వ్రాస్తున్నారు:

ఇక్కడ నిర్మాణ కార్యక్రమం సాగింపబడుతున్నది. వంట్రంగం, ఏపలు, వడకుట, నేయుటలూ, పైంటింగు డ్రాయింగులూ ప్రకృతివైద్యం మొదలయినవి నేర్పబడుతున్నవి. హరిజన విద్యార్థులకు భోజనాదివసతులు ఉచితం 13-18 వయస్సు గల విద్యార్థులు దరఖాస్తులు పంపుకోవచ్చు.

విద్యార్థులకు సీట్ల కరువు

మదనపల్లి, జూన్ 30: కళాశాలలో ఇంటర్మీడియేటు సైన్సు గ్రూపులలో సీట్లు లేక చాలామంది విద్యార్థులు వెళ్ళిపోతూన్నారు.

నరసారావుపేట, జూన్ 29: యునివర్సల్ హైస్కూలులో తగిన వసతిలేక, 250 మంది విద్యార్థులకు ప్రవేశం దొరకలేదు. సి. ఇ. వో., గుంటూరు సర్కిల్ కివిజయల్ ఇన్‌స్పెక్టరూ నిన్న వచ్చారు. భవనాలను చూచారు. సత్వరవసతి ఏర్పాటు కానిచో కొత్త విద్యార్థులు చేర్చుకోకూడదని ఉత్తరువు చేసినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర కేసరిని విడవాలి

గుంటూరు తాలూకా కాంగ్రెసు అసెంబ్లీ సమావేశం మేకా కోటిరెడ్డిగారి అధ్యక్షతను జూన్ 29 న జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు టంగుటూరి ప్రకాశంగారిని ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

బెల్జియం రాజు

రాజ్యపరిత్యాగం చేయవచ్చు

బ్రసెల్స్, జులై 3: బెల్జియం రాజు లియొపాల్డు, త్వరలోనే రాజ్యపరిత్యాగం చేయవచ్చునని తెలుస్తూఉన్నది. బెల్జియం రీజెంటు, యువరాజు చార్లెస్‌కు, తాత్కాలిక ప్రధాని డాక్టర్ హాన్ ఆకార్‌కు లియొపాల్డు రాజు పంపిన రహస్య సందేశం ఇందుకు సంబంధించిందే అని అనుకుంటూ ఉన్నారు.

హరిజన ప్రచారకదళం

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ సహాయ కార్యదర్శి గరికిపాటి జోగయ్యశర్మగారు ఇలా వ్రాస్తున్నారు. జిల్లాలోని ప్రతి గ్రామమందూ సంచారం చేసి, "హరిజనుల కర్తవ్యం బాధ్యతలు"ను ప్రచారం చేయటానికి కళ్లెం రామస్వామిగారు మొదలయిన (9 గురు) వారిదళం బయలుదేరింది. ఈదళం రైతులు-రైతుకూలీలమధ్య సామరస్యం పెంపొందిస్తూ హరిజనులకు తోడ్పడుతుంది. జిల్లావాసులు ఈ దళానికి తగు సహాయంచేసి తోడ్పడగోరుకున్నారు.

రామసుబ్బారెడ్డి హరిజన విద్యార్థి వసతిగృహం

కడప, జులై 2. జిల్లా పౌరసభ కె. లక్ష్మణరావుగారి అధ్యక్షతను నిన్న జరిగింది. ఎన్. రంగారెడ్డి, ఖాదర్ మెహిదీన్ సాహెబ్, డాక్టర్ జాన్ మోసెస్‌గార్లు మొదలయినవారు కీ. శే. రామసుబ్బారెడ్డిగారి గుణగణాలనుగూర్చి మాట్లాడారు. రామసుబ్బారెడ్డిగారి స్మారకచిహ్నంగా ఇక్కడ హరిజనవిద్యార్థి వసతిగృహం నిర్మించటానికీ, జిల్లాలో 20 వేలు వసూలుచేయడానికీ తీర్మానించారు. ప్రతి తాలూకాలోను వసూలుచేయటానికి సంఘాలను ఏర్పాటుచేశారు.

గ్రామపరిశ్రమల ఉపసంఘ సభ

గొల్లపూడి సీతారామశాస్త్రిగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర గ్రామపరిశ్రమల ఉపసంఘం జూన్ 28 సమావేశమైంది. పై సంఘం తరపున, పుష్కర కమిటీవారు ఏర్పాటుచేసిన ప్రదర్శనముకు సర్వవిధాలా సహాయపడటానికి వేమూరి నారాయణమూర్తి, ఎర్నేని సుబ్రహ్మణ్యం గార్లకు అధికారం ఇచ్చారు.

పెళ్లిళ్లు

శ్రీ చిరుతోడుల నరసింహశాస్త్రికిని శ్రీ యర్రమిల్లి సత్యనారాయణగారి కుమార్తె రాజకుమారి తణుకులో జూన్ 21 న వివాహమైనది.

శ్రీ కిడాంబి వెంకటలక్ష్మీ నరసింహ అనంతనారాయణ దీక్షితులుకును శ్రీ రామానుజాచార్యులుగారి కుమార్తె వెంకటలక్ష్మి శేషమ్మకును గుంటూరులో జూన్ 29 న వివాహమైనది.

శ్రీ సుందరవేలు మొదలియార్‌గారికిని వేదవల్లివారి ఆడపడుచు తాయారమ్మగారికిని జూన్ 28 న కడపలో వివాహమైనది.

మ్యునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ టి. పి. రాపుకును ఇందిరమ్మకును జూన్ 29 న కడపలో వివాహమైనది.

కాళ్వేటినగరం రాజాగారి సోదరుడు శ్రీ ఆర్. కె. శ్రీనివాసవర్మ యువరాజా వారికిని, ఆర్. ఎ. బి. నరహరివర్మగారి కుమార్తె సౌ॥ తిరుమలకొండ మాంబకును జూన్ 27 న కాళ్వేటినగరం రాచనగరులో వివాహమైనది.

ఆర్. బి. సుబ్రహ్మణ్యవర్మగారి కుమార్తెలు సౌ॥ పద్మావతమ్మకు తిరుమలరాజు గారికిని, సౌ॥ శర్మిష్ఠాదేవికి ఆర్. టి. కృష్ణమరాజుకును ఇచ్చి జూన్ 28 న వివాహంచేశారు.

పి. సూర్యనారాయణగారు గారికుమార్తె సౌ॥ అనూరాధాదేవికి, పుంగనూరు రామకృష్ణగారికూ, జూలై 2 న ధర్మవరంలో వివాహం జరిగింది.

జేవాంగ కులజుడు పులికోట నాగయ్యకును పిచ్చుక కాశీరత్నాంకును జూన్ 27 న పెద్దన-మహర్షి దక్షానంద ఆశ్రమంలో సంస్కరణ వివాహం జరిగినది. వధువు పూర్వసువాసిని.

తాతిసేని వంకటనరసమనాయుడుగారి పుత్రిక సౌ॥ అక్కమాంబకును శ్రీనివాసులు నాయుడుకును తిరుత్తణిలో జూన్ 28 న వివాహమైనది.

ఆంధ్రాబ్యాంకి లిమిటెడ్

మచిలీపట్నం, జులై 4: 30-6-45 తేదీతో అంతమైన అర్ధసంవత్సరంలో ఆంధ్రాబ్యాంకి నికరలాభం 145147-11-6 నిరుకు యిదేకాలంలో నికరలాభం రూ 65071-2-0 లభించినదనుకొను. గత సంవత్సరం మొత్తానికి రూ 118146-6-10 లాభంవచ్చింది. నిరుటి లెక్కలలో నిల్వయుండిన రూ 373-15-10 మొత్తం కలిపి 145521-11-4 రూపాయలు ఈ అర్ధసంవత్సరంలో లాభాలక్రింద పంచబడును.

ముద్దు లొలుకు ముఖారవిందము

మీరు రెండ్నెళ్లను బడేయజాలని గొప్ప ఆస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిఫలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసనల్
కలకత్తా కెమికల్



వెంటనే సత్వరమే కావలెను
భారత విమాన దళమునకు ఉద్యోగులు

వాన్ కమిషన్డు ఆఫీసర్లకు భారత విమాన దళమువారు ఒక క్రొత్త శాఖను తెరచిరి. ఇందులో పొందగలుగు శిక్షణ. అనుభవములు విజయవంతమగు సివిల్ జీవనము గడుపుటకు లాభదాయకముగానుండును. భారత విమాన దళములోని సహోదర ఉద్యోగుల బాధ్యత ఇది—భారత వైమానికుల యోగక్షేమములను చూచు వ్యవహారములందు కమాండింగ్ ఆఫీసరులకు సహాయపడుట యుద్ధానంతరము భారత విమాన దళపు శాఖలలోనుండ నవసరము లేనివారు గవర్నమెంటు ఉద్యోగమును సంపాదించుటకు అవకాశము కలదు. ఏలయనగా, సైన్యములలో పనిచేసినవారి నిమిత్తము ప్రభుత్వము అడే యుద్యోగములను కాళీగా యుంచుచున్నది.

యోగ్యతలు

విద్య ఇండియన్ యూనివర్సిటీలో బి ఏ ప్యాసయి యుండుట కనీసపు యోగ్యత. వయస్సు 20-38 సంవత్సరముల మధ్య ఆరోగ్యము: వైద్య పరీక్షలో తగినట్టుగాయుండి. ఏ వ్యాధులు లేకుండ యుండవలెను. హోదా. అభ్యర్థులు 2.వ క్లాసు ఎయిర్ క్రాఫ్టమన్‌గా తీసుకొనబడుదురు. తరువాత యాక్టింగు సార్జెంటు హోదాకు ప్రమోటు చెయ్యబడుదురు. శిక్షణ ప్రారంభమగులతోడనే జీతము ఇయ్యబడును. జీతములు. యాక్టింగు సార్జెంటుకు నెలకు రు 115 లు ఫ్లయిట్ సార్జెంటుకు నెలకు రు 130 లు వారంట్ ఆఫీసరుకు నెలకు రు 200.లు సౌకర్యములు: సహాయక ఉద్యోగులందరకు భోజనము, దుస్తులు, బస ఉచితము. వైద్యము ఉచితము. భారత వైమానికులకు ఇయ్యబడు ఇతర సౌకర్యములన్నియు ఇయ్యబడును.

దరఖాస్తు చేయు విధము

సమీపములోని రిక్రూటింగు ఆఫీసులో అడుగుటగాని, వ్రాసి తెలుసుకొనుటగాని చేయుడు. రిక్రూటింగు ఆఫీసుల పట్టిక యిది —

మద్రాసు : పురుసైవాక్కం హైరోడ్, పోస్టు.
బెంగుళూరు : కుబ్బాన్ రోడ్.
తిరుచినాపల్లి : మధుర రోడ్
బెజవాడ : బందరు రోడ్.
కెల్లూరు : 15 ఆర్చీడన్ లైన్.
మైసూరు : గాంధి సర్కిల్.

AAA 1491 TG

ప్రారంభదినము 6-7-1945 శుక్రవారము

స్టార్ మద్రాసు

న్యూ హన్సువారి

ద్రౌపది

నిర్మాణము

సుశీలరాణి, చంద్రమోహన్, డేవిడ్, దీక్షిత్

తదితర సుప్రసిద్ధ నటీనటీ బృందము.

డైరెక్షన్ బాబురావు పటేల్.

మరియు

ప్రపంచ మంతటా పేరొందిన నట శిఖామణి రాంగోపాల్ అతని పరివారము వారి "ప్రత్యేక బ్యాలెట్"

పంచమవేదమైన మహాభారతమునుండి వెడితెరపై కెక్కించిన అత్యంతమహోజ్జ్వలఘట్టము.

రోజూ 2 ఆటలు సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు.

శని, ఆదివారాలు మ॥ 3-15 గంటలకు మ్యాటినీలు.

SUNSHINE

గ్లాక్సో

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫౌస్టర్ అండ్ కో., లిమిటెడ్. బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు.



ప్రసిద్ధిచెందిన చిష్టీడైమండ్ ఆయిల్ ఎక్స్‌పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి పేలకొలది పనిచేయుచున్నవి.

సోల్ ఏజంట్లు:

కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,

ఇంజనీర్లు, బెజవాడ.

రాజాస్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. దట్టమైన మెత్తని కురులను పెంచును.

సురజ్మల్ వజ్రములు

313, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

కీ॥ శే॥ ముట్నూరి కృష్ణరావుగారు

ఆంధ్రసంపాదకకార్యవర్గసభ

ఆంధ్రదేశీయ సంపాదకసంఘం కార్యవర్గం సమావేశము మదరాసు స్థానిక పత్రికాధిపతుల సమావేశము డా॥ అప్పారావుగారు (సంపాదకులు సూర్యప్రభ) అధ్యక్షతన జూన్ 29 సాయంత్రం మద్రాస్ వి. సి. హాలులో జరిగినది. ఈ తీర్మానములు చేశారు.

సంస్మృతి

"సుమారు 40 సంవత్సరములనుండి భారతజాతీయోద్యమముతో పత్రికా జీవనమును మేళవింపచేసి నిరంతర కృషితోను, ప్రతిభా విశేషముచేతను ఆంధ్రదేశీయ విజ్ఞాన వికాసములకు ఆకుంఠిత నిపాదిక్షతో పని చేసిన యీ యజ్ఞవిరమును భారతీయ ఆంధ్రదేశ పత్రికాలోకమునకు ఆదర్శప్రాయులయిన కృష్ణాపత్రిక సంపాదకులు శ్రీ ముట్నూరి కృష్ణారావుగారి అకాల మరణమునకు హృదయపూర్వకమగు సంతాపము వెలిబుచ్చుచూ వారి కుటుంబీకులకు బంధుమిత్రులకూ సానుభూతి తెలియచేయుచున్నారు.

కృష్ణరాయభవనం

శ్రీ ముట్నూరి కృష్ణారావుగారి పట్ల గల అపార భక్తివిశ్వాసములకు ప్రత్యక్ష నిదర్శనముగా ఆంధ్ర రాష్ట్రి ముఖ్య కేంద్రమున్న కృష్ణా తీరమున్న అయిన బెజవాడ పట్టణములో శాశ్వతముగా ఆంధ్రదేశములోను బయటను ఆంధ్రులచే నిర్వహింపబడుచున్న పత్రికల శాశ్వత ప్రదర్శనాలయముగాను పరస్పరం దిరముగాను ఆంధ్రరాష్ట్రీయ పత్రికల సంఘముయొక్క ప్రధాన కార్యాలయముగాను ఉండి ఆంధ్రదేశములో జరుగు వివిధ పత్రికా సారస్వత వైజ్ఞానిక, కళా సమావేశాలకు ఉపయోగపడుచు విస్తృత సుప్రసిద్ధ ఆంధ్రదేశీయ పత్రికా నిర్వాహకుల చిత్రపటాలయముగా చేయుటకు "కృష్ణరాయభవనము" అన్న పేరుతో ఒక భవనము నిర్మించుటకు తీర్మానించనైనది.

నిధి సేకరణ

అందులకు వలయునిధిని వెంటనే సేకరించుటకున్ను ట్రస్టు ఏర్పాటుచేసి రిజిష్టరీ చేయించుటకున్నూ ఆగస్టులో జరుగు పత్రికా సంపాదకుల వార్షిక సభలోగా సంసిద్ధత చేయవలసినదిగా కోరుచూ యీ తీర్మానమును వారిని ఉపసంఘముగా నియమించడమయినది. సంఘ అధ్యక్షులు పసుమర్తి పరభద్రస్వామిగారు ప్రధాన కార్యదర్శి, శ్రీ దెరుకువాడ వెంకటనరశింహంగారు ఉపసంఘం అధ్యక్షులు, భాషా సుబ్బారావుగారు—ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దేవరకొండ శంభుప్రసాదుగారు ఆంధ్రపత్రిక, నార్ల వెంకటేశ్వరరావుగారు ఆంధ్రప్రభ, న్యాయపతి నారాయణమూర్తిగారు; బండి బుచ్చయ్యగారు (ములుకోల) పప్పూరి రామాచారిగారు (సాధన) నెల్లూరి రామానాయుడుగారు జమీన్‌రైతు, కె. వేమరెడ్డిగారు (కృషి) అకిలాలీగారు పకోసి, వి. రమణారావుగారు విశాలాంధ్రవాణి, సి. యస్. నాయుడుగారు తెలింగాణ, సూరివరపు ప్రతాపరెడ్డిగారు గోలకొండ, అడవి బాపిరాజుగారు (విరాజదా) సుమ్మల వెంకటరామయ్యగారు ప్రజాశక్తి, గాజిచర్ల హరిసర్వోత్తమరావుగారు కార్యదర్శి ఆంధ్రమహాసభ, పాతూరి నాగభూషణంగారు కార్యదర్శి ఆంధ్రసంఘం, పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు కార్యదర్శి, ఆం. జర్నలిస్టుల సంఘం. మంగళంపల్లి చంద్రశేఖరంగారు ఏలూరు.

వైస్ సంఘములో నిధిసేకరణకు సహాయ సహకారములు చూపు యితరులను కూడా సభ్యులుగా చేర్చుకొని కార్యక్రమము జరిగించుటకు ఉపసంఘమునకు సంపూర్ణ అధికారం యివ్వటమయినది. ఉపసంఘం మీటింగు కోరం 5 మంది సంఘం కన్వీనరు సహాయ కార్యదర్శి చిలకమర్తి సత్యనారాయణాచార్య. (క్రమజీవి.)

కోటాలు

ఈమధ్య చిన్నపేపర్లకుగల స్టేషనెంటు కోటాలు సహజరేటు కోటాగా మార్చి యివ్వనిచో కొద్దు యివ్వబడదని ప్రభుత్వం చేసిన ప్రకటనకు యీసభవారు విచారం వెలిబుచ్చుచూ చిన్నపత్రికలను గూడా పనిచున్నవలనించి వాడువారివలే భావించి ఆ సౌకర్యములు కోరినవారికి కలుగచేయవలెను.

చేనేత వస్త్రాల కంట్రోలు

మదరాసు రాష్ట్రంలో చేనేత వస్త్రాల కంట్రోలు నియమాలు త్వరలో అమలు జరుపబడునని తెలియుచున్నది. మిల్లుదరపు బొంబాయి వస్త్రముకంటె ప్రతిదినం తగ్గుతూ యనుచున్న చేనియు, ఒట్టిపోరుపు వ్యాపారస్థులనని తెలియుచున్నది.

చేనెత్తరాష్ట్రమునుండి చేనేత వస్త్రాలు బయటకు ఎగుమతి చేయుటకు ప్రభుత్వం వారు నిర్బంధించిరని తెలియుచున్నది.

రాష్ట్రవార్తలు

రాజమహేంద్రవరము

క్రొవ్విడి వెంకటరాజుగారి అధ్యక్షతను పత్రికా రచయితల సభ జూన్ 30 న జరిగింది. రాజకీయ ఖైదీలకు డిపెన్సెలను సేవచేయకుండా వెంటనే విడుదల చేయాలని సభవారు ప్రభుత్వాన్ని కోరారు.

బెజవాడ

న్యూనిసిపల్ కౌన్సిలువారు (పర్మనెంటు) డి. గోవిందరాజులు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమైనారు. జూలై 22, 24, తేదీలలో ఇక్కడికి రానున్న ఏ.పి.వాణ్ట్రోగారిని, మద్రాసు మేయర్‌కును, అందరు మాజీకౌన్సిలరులకూ సివిల్ ఎడ్రెసులు యివ్వడానికి తీర్మానించారు.

తెనాలి

నన్నపనేని పంకటరావుగారు 1943-44 154-12-0 తెనాలి సేషనల్ క్లబ్బుకూ, 25 ప్రకాశంనిధికి 25 చిమ్మారు ఆస్టిస్టైదీల రిలీఫునిధికి వీరాళాలు యిచ్చారు.

కడప

మునిసిపల్ పోలీసు ఇన్‌స్పెక్టరు. యం. శ్రీరాములునాయుడుగారు జూన్ 27 న జూద గృహంలో ప్రవేశించి రు 843/-లు లోపం పట్టుకొని, 9 మందిని అరెస్టు చేశారు. వారిని జామీనుపై విడుదల చేశారు.

చిత్తూరు

చిత్తూరు హోటల్ ప్రొప్రైటర్ల సంఘమువారు జూన్ 29 న జిల్లా కలెక్టరు జనాబ్ కరంతుల్లా సాహెబుగారి అధ్యక్షతన సమావేశమైనారు. తమ కొరతలను వివరించుచున్నారు. అవసరమైన వస్తువులను వీలైనంతవరకు సప్లయిఅయేలాగు ఉత్తర్వు చేస్తానని కలెక్టరు తెలిపాడు.

చల్లపల్లి

జనితాలూకా పేరెంట్స్ అసోసియేషను వారు ఇక్కడ జూన్ 30 న సభజరిపారు ఒకటిరెండు సబ్జక్టులలో రెండుమార్కులు తక్కువవచ్చిన ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులను ప్యాసుచేసి, సప్లిమెంటరీ లిస్టు ప్రకటించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని కోరారు.

సరసన్నపేట

నీటికి ఎద్దడిగా ఉంది. నూతులలోను చెరువులలోను నీరులేదు. పూడికలు తీయించలేదు. ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు.

శ్రీకాకుళం

కూరగాయలకు కరువుగా ఉన్నది. అరటికాయ ఒక అణా, వంకాయ ముక్కాని. అర్థాకలితో ప్రజలు బాధపడుచున్నారు.

ధర్మవరం

వస్త్ర వ్యాపారుల సంఘం ఏర్పాటు అయింది. పెబ్బూరు గోవిందప్పగారు అధ్యక్షులుగాను, చిందులూరి రామచంద్రయ్యగారు కార్యదర్శిగాను ఎన్నికలు జరిగినవి.

పెడన

పెడనలో జూన్ 10 న జక్కుల నాగన్నగారి అధ్యక్షతను దేవాంగ సంఘం యేర్పాటు అయింది. వార్త సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగానూ, యర్రకోటయ్యగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

తిరుత్తణి

పండిత బూమారు రామానుజులు రెడ్డిగారు జూన్ 28 న తిరుత్తణి బోర్డు హైస్కూలు విద్యార్థుల సభలో భగవద్రామాయణ వాల్మీకులను గూర్చి ఉపన్యసించారు.

దాములూరు

బెజవాడ తాలూకా దాములూరులో జూన్ 18 న కాంగ్రెసు నాయకుల విడుదలకు సంబరంగా సభ జరిగింది.

చేబ్రోలు

త్రి చేబ్రోల్ధారక విద్యాపరిషత్ వార్షికోత్సవాలు జూన్ 27,28 లలో జరిగినవి. 27 న సుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి అధ్యక్షతను జరిగిన సభలో ఎలవర్తి రోశయ్య, దేశిరాజు కృష్ణశర్మ గార్లు మాట్లాడారు. దేశిరాజు కృష్ణశర్మగారి అధ్యక్షతను 28 న జరిగిన సభలో వాడవల్లి సోమయాజులు, డా. మూలేటి రామారావుగార్లు మాట్లాడారు.

బీమవరం

రాయసం వెంకట్రామయ్య (కాంతిజీ కమిటీ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జూన్ 29 న సభ జరిగింది. ఈ సాలు స్కూలు ఫైనలు (ఆంధ్రవిశ్వవిద్యాలయం) ఫలితాలు అసంతృప్తి కరంగా ఉన్నవి; ఒక క్లాసులో ఒకటి రెండు మార్కులు తక్కువై చాలామంది విద్యార్థులు; కావున మరొక పరీక్షాఫలితాల జాబితాను తయారుచేయవలె అని సభవారు తీర్మానించారు.

మదరాసు రేడియో

జూలై 7 శనివారం

(వి. యు యం. 211 మీ) ఉ॥ 8-30; సా॥ 7-15 పి. ఆర్. లక్ష్మీపతినాయుడు మ॥ 2-10 సా॥ 5-30 సి. రీల మ॥ 2-30 యం. గణపతి మ॥ 3-0 రికార్డులు. సా॥ 6-0 లయచిత్రం రా॥ 8-0 చిత్తూరు సుబ్రహ్మణ్యశర్మ రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 గీతావళి సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. వి. రాజమయ్యర్ (వీణెలు) సా॥ 6-0 యన్. ఆర్. పి. అయ్యర్ రా॥ 8-0 మదరాసులోవలె రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 5:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషీన్‌పప్పు రిలీ ఆఫీసువెం 60-0-0 61-0 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంధి) 1-కి చెక్కరకం స్థానులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) రు. 148-0-0 పెంకాయనూనె 38 పౌనుగం డబ్బా 1-కి 20-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరకాతేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ రీలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంధి 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (పిల్లరధర) 53-6-0 పెట్లా బంగారు తుం 79-0-0. పీనపెండి తుంము 100-కి (రెడి) 138 8 0 తుం పెండి 1-కి 1-7-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 4:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅞	25⅞
వాయిదా	25⅞	25⅞

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు పౌను 1-కి హాజరు పౌ. 8-12-3 పౌ 8-12 3.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై 4:

వేరుసెనగలు కొలోమాండల్ పప్పు – ఇండియా. తూర్పుకోస్తా వరుకు టన్ను 1 కి నామకం

నిన్నటిధర	నేటి ధర
పౌ. 30-15-0	పౌ. 30-15-0

డిటో పశ్చిమకోస్తా వరుకు టన్ను 1 కి నామకం

పౌ. 30-15-0	పౌ 30-15-0.

ప్రకటన

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

(స్థాపితము – 1923)

ఈ బ్యాంకు సబ్ ఆఫీసు

రామారావుపేట (కాకినాడ)

యందు శుక్రవారము 6-7-1945 నేదిన

రావు బహదూరు శ్రీ బి. బి. సర్వారాయుడు

(కపిలేశ్వరపురం జమీందార, తూర్పుగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులు) గారిచే

ప్రారంభోత్సవము జరుపబడును.

మత సామరస్య

మునకై అంకిత

మియ్యబడినది.

ఒక మతము సత్యంగా వుంటే తదితర మతములన్నియు సత్యంగా వుండాలి.

EASTERN REMEDIES CALCUTTA · MADRAS

ఈస్టర్న్ రెమిడీస్

(బెంగాల్)

శుద్ధమైన ఆయుర్వేదౌషధములు తయారు చేయువారు.

కలకత్తా ఆఫీసు: 143, బి. కే. మాయిత్రారోడ్, బొర్నగోర్, 24 పరగణాలు.

మద్రాసు సెంటర్: 17-సి, బ్రాడ్వే, జి. టి. మదరాసు.



ఆతని విజయమునకు ఇప్పుడే సన్నాహము జరుగుచున్నది

అతని తండ్రి అతని విద్యకొరకు గట్టి ఏర్పాట్లు చేయుచున్నాడు

అతడు ఒక చిన్నబాలుడేయైనను ఖిద్య నేర్పుటకు ద్రవ్యము కావలెనను దూరదృష్టి అతని తండ్రికి కలదు. అతని బడిజీతమును తెలివిగా ఇప్పుడు వడ్డికి వేసినాడు. 12 సంవత్సరములలో ఆ స్వైకమే నూటికి 50 వంతుల వడ్డితో వృద్ధియై అతడు పెరిగి పెద్దవాడైనపుడు యూనివర్సిటి (కళాశాల) విద్యను అభ్యసించుటకు అడిసరిపోవును. ఇందుమూలముగా సంపూర్ణమైనట్టియు ఫలప్రదమైనట్టియు విద్యను కలిగి ధైర్యముతో లోకవ్యవహారములందు ఆయన ప్రవేశించవచ్చును

అతడు తన తండ్రికి ఎంత ఋణపడియున్నాడు! నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులలో తన డబ్బును దాచుకొనుటకు చేసికొనిన నిర్ణయమునకు అతని తండ్రి ఎంతఋణపడియుండును! మీరు మీకుమారునకు ఇంత లాభము కలుగజేయగలరా? అది మీ మీదనే ఆధారపడియున్నది. బిడ్డలు లైన తండ్రులజతలో మీరును చేరి, మీ అదనపురాబడిని.

కూర్చిమొత్తములను దాచుకొనదలగిక్షిదారు రూ. 5 లదుబక సర్టిఫికెట్టును కొనవచ్చును లేక ఒక్కొక్కటి అ. 4. అ. 8. రూ. 1 వంతున సేవింగ్సుస్టాంపులనుకొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటు వారిచేనియమింపబడిన అధికారముపొందిన ఏ ఏజెంటుపద్దనైన లేక సేవింగ్సు బ్యూరోలలోను పోస్టాఫీసులలోనుదొరకును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుకొనుడు

★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.

★ నూటికి 4½ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును దీని మీద ఇన్‌కమ్ టాక్సులేదు.

★ మూడు సంవత్సరములైనతరువాత చేరినవడ్డీలో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు.)

AAA 124

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.